ప్రజాశక్తి

ఆదివారం 29 జనవరి 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

గుంటూరులో ఆంధ్రా క్రైస్తవ కాలేజ ఆడిటోరియంలో నిర్వహించిన సభలో అభివాదం చేస్తున్న నాయకులు

వార్తలు 4,5 పేజీల్లో

నరసరావుపేటలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న నాయకులు

హోదా ఇచ్చే వరకూ పోరాటం

యువజన, విద్యార్థి సంఘాల సమరయాత్రలో నేతలు
గుంటూరు, నరసరావుపేటలో యాత్రకు ఘన స్వాగతం

యార్డులో కొనసాగుతున్న రద్దీ

రోజుకు లక్ష టిక్కిల రాక - సగటు ధర రూ.3 వేల వరకు తగ్గుముఖం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు మిర్చి యార్డులో రద్దీ కొనసాగుతోంది. గత వారం రోజులుగా భారీగా మిర్చి టిక్కిలు రావడంతో యార్డులో క్రయ విక్రయాలు ఊపందుకున్నాయి. యార్డులో ఎటుచూసినా మిర్చి టిక్కిలే కన్పిస్తున్నాయి. వివిద ప్రాంతాల నుంచి టిక్కిలు తీసుకువచ్చిన రైతులు తేమశాతం అదనంగా ఉందని వ్యాపారులు చెప్పడంతో కొంత మంది తమ మిరపకాయలను యార్డు ఆవరణలో ఆరబోసి ఎండబెడుతున్నారు. నిత్యం లక్ష టిక్కిలకు పైగా సరుకు వస్తే యార్డులో మరో రెండు రోజుల్లో నిల్వలు మూడు లక్షల టిక్కిలకు చేరుకునే అవకాశం ఉంది. సరుకు భారీగా వస్తుండటంతో వ్యాపారులు ధరలను కొంత మేరకు తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. గత నెలతో పోలిస్తే ఈనెలలో సంక్రాంతి తరువాత ధరలు తగ్గుముఖం పట్టాయి. సాధారణ వెరయిటీలన్నీ క్వింటాలుకు రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు తగ్గాయి. సంక్రాంతి ముందు వరకు కనిష్ట సగటు ధర రూ.10 వేల వరకు ఉండగా గత వారం రోజులుగా రూ.8 వేల నుంచి రూ.10వేల మధ్య ఉంటోంది. అలాగే గరిష్ట ధరలు రూ. 15 వేల నుంచి రూ.20 వేల లోపు ఉంటున్నాయి. అంతకు ముందు గరిష్ట ధర రూ.20 నుంచి25 వేల వరకు పలికింది. ప్రస్తుతం విదేశీ ఆర్డర్లు లేకపోవడం, కాయలునాణ్యత తగ్గడం, తాలు కాయలు ఎక్కువగా రావడంతో ధరలు తగ్గాయని వ్యాపారులు చెబుతున్నారు. ప్రస్తుతం పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు, బళ్లారి జిల్లాల నుంచి ఎక్కువగా మిర్చి గుంటూరు యార్డుకు వస్తోంది. గత నెలలో నాణ్యమైన సరుకు వచ్చినప్పుడు సగటు ధర రూ.20 నుంచి రూ.22 వేలు ఉండగా ప్రస్తుతం రూ.17 వేల నుంచి రూ.20 వేల మధ్యన వస్తుందని చెబుతున్నారు. సగటున గరిష్టంగా రూ.15 వేలకు వరకు ధర వస్తుంది. మొత్తంగా గత కొన్ని రోజులుగా కనిష్ట ధర రూ.8 వేలు, గరిష్ట ధర రూ.17 వేలు సగటున ఉంటోంది. గత వారం కన్నా ఈ వారంలో క్వింటాలుకు రూ.3 వేల వరకు తగ్గింది. అధిక వర్షాలు, మాండూస్ తుపాను, తెగుళ్ల ప్రభావం వల్ల దిగుబడి గణనీయంగా తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. రెండేళ్ల క్రితం 20 క్వింటాల్లు దిగుబడి రాగా గత ఏడాది తామర తెగులు వల్ల గరిష్టంగా 10 క్వింటాళ్ల వరకుదిగుబడి వచ్చింది. ఈ ఏడాది కూడా ఎకరాకు 10 నుంచి 15 క్వింటాళ్ల మధ్య దిగుబడి వస్తుందని ఆశిస్తున్నట్టు యార్డు కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. నాణ్యత ప్రాతిపదికన తేజ, బాడిగ తదితర మేలైన రకాల ధరలు పెద్దగా తగ్గలేదని, సాధారణ రకాలు ధరలు నాణ్యత ప్రాతిపదికన తగ్గాయని తెలిపారు.

రూ.2.28 కోట్లతో మౌలిక వసతులు

లాం లేఅవుట్ పరిశీలించిన కలెక్టర్, స్పెషల్ సెక్రెటరి

ప్రజాశక్తి-గుంటూరు

జిఎంసి పరిధిలోని లాం లేఅవుట్‌లో నిర్మిస్తున్న జగనన్న ఇళ్ళ నిర్మాణాలను శనివారం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, స్పెషల్ సెక్రెటరీ హౌసింగ్ బి.ఎం.దివాన్ మైదెన్‌తో కలసి పరిశీలించారు. లేఅవుట్‌లో 115 ఎకరాల్లో 5421 ప్లాట్లు వేయడం జరిగిందని, అందులో 3582 ప్లాట్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. రూ.2.28కోట్లతో మౌలిక వసతులు కల్పించామని స్పెషల్ సెక్రటరీకి వివరించారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.1.80 లక్షలు, ఉచిత ఇసుక, రాయితీపై సిమెంట్, ఇనుము ఇస్తారని, డ్వాక్రా సభ్యులకు రూ.35 వేలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఉగాది లక్ష్యాలు పూర్తి చేయడానికి రోజువారీ ప్రణాళికలు తయారు చేసుకోవాలని వార్డు ఎమినిటీ సెక్రటరీలను కలెక్టర్ ఆదేశించారు. లే అవుట్‌లో విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని లబ్దిదారులు కోరగా, అందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని విద్యుత్ శాఖ జే.ఈ నాగరాజును కలెక్టర్ ఆదేశించారు. పర్యటనలో హౌసింగ్ పీడీ సాయినాథ కుమార్, తహశిల్దార్ ఫణీంద్ర, కాంట్రాక్టర్లు మధుసూధన్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి : కమిషనర్

జగనన్న లేఅవుట్స్‌లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని, లబ్దిదారుల బ్యాంక్ అకౌంట్స్ ఓపెనింగ్ త్వరగా పూర్తి చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఇంజినీరింగ్, హౌసింగ్ అధికారులు, ఎమినిటి కార్యదర్శులను ఆదేశించారు. శనివారం కమిషనర్ పేరేచర్లలోని జగనన్న లే అవుట్‌లో ఇళ్ళ నిర్మాణాలు పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జగనన్న లేఅవుట్స్‌లో లబ్దిదారులు ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం చేసుకోవాలని, అందుకు తగిన తోడ్పాటుని జిఎంసి అందిస్తుందని చెప్పారు. ప్రతి లబ్దిదారుడు బ్యాంక్ అకౌంట్ ఓపెనింగ్ చేసుకోవాలని, ఇప్పటికే బ్యాంక్ ప్రతినిధులు అకౌంట్ ఓపెనింగ్‌కు అందుబాటులో ఉన్నారన్నారు. ఇళ్ళ నిర్మాణ కాంట్రాక్టర్లు పనులు వేగంగా చేయాలని, మార్కింగ్, బిల్స్ ప్రాసెస్ ఎమినిటి కార్యదర్శులు ఎప్పటికప్పుడు చేస్తారన్నారు. లే అవుట్‌లో ఎక్కడైనా విద్యుత్ స్థంబాల అవసరం ఉంటే ముందే సదరు శాఖ అధికారులకు తెలియచేయాలన్నారు. కమిషనర్ లబ్దిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ సొంత ఇల్లు ఉండాలనే బృహత్ ఆశయంతో ఇళ్ళ స్థలాల పంపిణీ చేసిందని, అందుకు అనుగుణంగా ఇంటి స్థలం పొందిన లబ్దిదారులు తప్పనిసరిగా ఇంటి నిర్మాణం చేసుకోవాలన్నారు. ఇళ్ళ నిర్మాణ సమయంలోనే మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.పర్యటనలో జిఎంసి ఎస్ఈ ఎస్ఈ భాస్కర్, ఈఈ సుందర్రామిరెడ్డి, డిఈఈ రమేష్ బాబు, హౌసింగ్ ఈఈ శంకర్రావు పాల్గొన్నారు.



8లో

జీవో నెం1 అప్రజాస్వామికం

పల్నాడు జిల్లా నరసరావుపేట సదస్సులో ఎపి బార్ కౌన్సిల్ సభ్యులు, ఐలు రాష్ట్ర అధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాద్

వాలంటీర్లకు ఆపదమిత్ర శిక్షణ

ప్రజాశక్తి అమరావతి

అమరావతి మండల పరిధి ధరణికోట గ్రామ సచివాలయంలోని వాలంటీర్లకు ఆపదమిత్ర శిక్షణను ఏపీ ఎస్‌డిఆర్ఎఫ్ టీమ్ శనివారం కృష్ణా నది ఒడ్డున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ వాలంటీర్లకు ఏపీఎస్‌డిఆర్ఎఫ్ టీమ్, నాగేశ్వరావులు కృష్ణానది ప్రాంతంలో వాలంటీర్లకు ఆపద సమయంలో ప్రాణాలను కాపాడే విధానాలు వివరణలతో ప్రత్యక్షంగా వివరించారు. అనంతరం ఎంపిడిఓ పిన్నింటి.మాధురి మాట్లాడుతూ మనం చేసే సేవా,సాయం.. భావితరాలకు బాటగా నిలుస్తుందని, అందరికీ ఉపయోగ పడుతుందన్నారు. ఈఏఆర్‌యస్ఐ టి. అప్పలస్వామి, పోలీస్ సిబ్బంది, సర్పంచ్ మాదాసు.పావని, కార్యదర్శి కళ్యాణ్, కె.రంజిత్ కుమార్ , వాలంటీర్లు, గ్రీన్ అంబాసిడర్స్, సచివాలయ సిబ్బందికి పాల్గొన్నారు.

భారతీయ యోగా సదస్సు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి అరవింద హైస్కూల్లో భారతీయ యోగా కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సదస్సుకు సురక్ష అకాడమీ(ఆయుర్వేదం-యోగ) నుండి డాక్టర్ మాణిక్యేశ్వరరావు మరియుడాక్టర్ పూర్ణ రాజేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేశ్వరి మాట్లాడుతూ యోగా యొక్కగొప్పదనాన్ని, దాని వలన మన జీవన విధానంలో వచ్చే మార్పులను గురించి విద్యార్థులకు వివరించారు. డాక్టర్ మణికేశ్వరరావు యోగ మన శరీరంలో దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షించి ఏ విధంగా ఆరోగ్యంగా ఉంచుతుందో వివరించారు. విద్యార్థులకు సూర్య నమస్కారాలను నేర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త శివరాం, అరవింద విద్యాసంస్థల కరస్పాండెంట్ ఇంద్రాణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జస్టిస్ గోపాలకృష్ణారావును సత్కరిస్తున్న న్యాయవాదులు

జస్టిస్ గోపాలకృష్ణారావుకు అభినందనలు

ప్రజాశక్తి-గుంటూరులీగల్

గుంటూరు మొదటి అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న వి.గోపాలకృష్ణారావు శుక్రవారం రాష్ట్ర హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు గుంటూరు బార్ అసోసియేషన్ శనివారం అభినందన సభ నిర్వహించారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. జస్టిస్ గోపాలకృష్ణారావు కృష్ణాజిల్లాలోని చల్లపల్లిలోలో జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం చల్లపల్లిలోనూ, న్యాయ విద్య మచిలీపట్టణంలోని హిందూ కాలేజ్ ఆఫ్‌లాలో పూర్తి చేశారు. అనంతరం, అవనిగడ్డ బార్ అసోసియేషన్‌లో న్యాయవాద వృత్తి చేపట్టారు. 1994లో జూనియర్ సివిల్ జడ్జిగా, 2007లో సీనియర్ సివిల్ జడ్జిగా, 2016లో అదనపు జిల్లా జడ్జిగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జరిగిన అభినందనసభకు గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పాలడుగు వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్ధసారథి పాల్గొని మాట్లాడుతూ గోపాలకృష్ణ గుంటూరులో మంచి న్యాయమూర్తిగా పేరుతెచ్చుకున్నారని అన్నారు. న్యాయవాదులు మాట్లాడుతూ ఎవరికీ ఇబ్బంది లేకుండా ఎక్కువ కేసులు పరిష్కారం చేశారని అన్నారు. అనంతరం న్యాయవాదులు పి.రాజారావు, ఎ.ప్రసాద్, వి.ప్రసాద్, ఎస్.సత్యనారాయణ, శాంతకుమార్, పాములు, గవర్నమెంట్ ప్లీడర్ పి.వెంకటేశ్వర్లు, బార్ అసోసియేషన్ కార్యదర్శి జయపాల్, కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు ఎస్.బ్రహ్మానందరెడ్డి, వి.బ్రహ్మారెడ్డి, ఆర్.మాధవి మాట్లాడారు.

పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి, ఎమ్మెల్సి మాణిక్య వరప్రసాద్

పోటీల్లో తలపడుతున్న ఎడ్ల జత

ఎమ్మెల్సి డొక్కా మాణిక్యవరప్రసాద్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే

ఒంగోలుజాతి ఎడ్లకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు

- పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి , ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్
- నేడు సీనియర్స్ విభాగంలో ముగింపు పోటీలు ,బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి-నరసరావుపేట

ఒంగోలు జాతి పశువుల వలన ఆంధ్ర రాష్ట్రానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈనెల 22 నుండి సత్తనపల్లి రోడ్డులోని జిల్లా క్రీడా ప్రాంగణంలో రైతు సంబరాలలో భాగంగా గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న గోపిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి మెమోరియల్ జాతీయస్థాయి ఒంగోలు జాతి వృషభరాజముల బలపదర్శన పోటీలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మరియు ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్‌లు కలిసి ప్రారంభించారు. ముఖ్య అతిథులు ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, ప్రకాశం జిల్లా జడ్పీ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఆమె తనయుడు దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌లను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించారు . శనివారం జూనియర్స్ విభాగంలో 11 జతలు తలపడ్డాయి. ఆదివారం సీనియర్స్ విభాగంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీలలో ప్రథమ బహుమతి చాటిన ఎడ్ల జత యజమానులకు రూ .1 లక్ష నగదు బహుమతి అందజేయనున్నట్లు పేర్కొన్నారు. పోటీల సందర్భంగా అధిక సంఖ్యలో వచ్చే ప్రజలకు నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత భోజనం, మంచినీటి వసతి కల్పించడం జరిగింది. బల ప్రదర్శన లో పాల్గొని ప్రతిభ చాటిన మొదటి పది జతలకు నగదు బహుమతులతో పాటు అన్ని జతలకు కన్సోలేషన్ బహుమతులు , జ్ఞాపికలను కమిటీ సభ్యుల అందజేయనున్నట్లు తెలిపారు.

రైతులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సిలు

హెల్మెట్ ధారణపై అవగాహన :ఎస్పి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు జిల్లా వ్యాప్తంగా హెల్మెట్ ధారణ పై జిల్లా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పి ఆరిఫ్ హఫీజ్ కోరారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని ఆయన కోరారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలోని పోలీసు అధికారులు విద్యార్థులకు "సేఫ్టీ ఫస్ట్ హెల్మెట్ మస్ట్" అను నినాదంతో జిల్లా పోలీస్ అధికారులు హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. హెల్మెట్ వాడకంతో రోడ్డు ప్రమాదాల బారిన నుండి బయటపడవచ్చునని, కొద్దిపాటి గాయాలతో ప్రాణాలు కాపాడుకోవచ్చునన్నారు. ద్విచక్ర వాహనదారులను రోడ్డు ప్రమాదాల బారి నుండి రక్షించే ప్రయత్నంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా హెల్మెట్ల గురించి ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. హెల్మెట్ల కొనుగోలు భారం,అసౌకర్యం అనుకోవద్దని హితవు పలికారు. హెల్మెట్లు దరిస్తే ప్రమాద తీవ్రత తక్కువగా ఉంటుంది. హెల్మెట్లు కొనుగోలు చేసి వాటిని పెట్టుకునే వాహనాలు నడపాలని, ఇంటి వద్ద మన కోసం కుటుంబ సభ్యులు ఎదురు చూస్తుంటారని గుర్తించుకోవాలన్నారు. తేలికపాటి నాణ్యమైన హెల్మెట్ లను కొనుగోలు చెయ్యాలని, తలకు సరిపడే విధంగా చూసుకోవాలని, తల, మెడ, గడ్డం కింద భాగం వరకు రక్షణ ఇచ్చే విధంగా ఉండాలన్నారు. తలకు హెల్మెట్ ఉన్నప్పుడు వెనుక వచ్చే వాహనాల హారన్ వినపడేలా ఉండాలన్నారు. చిన్నపాటి దూరమైనప్పటికీ ప్రయాణ సమయంలో వాహనచోదకులు వీటిని ఉపయోగించాలన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌పి ఆరిఫ్ హఫీజ్

సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-తెనాలి

గతంలో ఎన్నడూ లేనివిధంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి పట్టణంలోని రజకచెరువు ప్రాంతంలో ఆయన పర్యటించారు. కౌన్సిలర్ వీర్లపాటి విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన వార్డు పర్యటనలో ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి మహిళలతో మాట్లాడారు. అర్హులై ఉండి పథకాలు అందని పక్షంలో నిర్భయంగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం చేయబోయే మరిన్ని సంక్షేమ పథకాలను వివరించారు. పథకాల కరపత్రాలను ప్రజలకు అందించారు. కార్యక్రమంలో చైర్పర్సన్ సయ్యద్ ఖలేదానశీం, షేక్ కాలేషావలి, బొమ్ము నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

సినీ నటి జమునకు నివాళి

తెనాలి కల్చరల్ పిల్మ్ సొసైటీ నివాళి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

అలనాటి కథానాయిక, మేటి నటి జమునకు పట్టణానికి చెదిన తెనాలి కల్చరల్ ఫిల్మ్‌సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. స్థానిక కొత్తపేటలోని వివేక విద్యాసంస్థల ఆవరణలో శనివారం సొసైటీ అధ్యక్షులు, వివేక విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ రావిపాటి వీరనారాయణరావు అధ్యక్షతన సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరనారాయణరావు మాట్లాడుతూ జమున తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకున్న నటి అని, తెనాలి ప్రాంతానికి చెందిన జమున మృతి ఈ ప్రాంత కళారంగానికి తీరనిలోటన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత వేజళ్ళ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ దాదాపు 200 చిత్రాల్లో నటించిన జమున చలనచిత్ర రంగంలో తనదైన ముద్రవేసుకున్నారని కొనియాడారు. కార్యక్రమంలో దివి సీతారామమూర్తి, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామ ప్రజల నివాళి

ప్రజాశక్తి దుగ్గిరాల

సినీ నటి జమునకు గ్రామ ప్రజలు శనివారం ఘనంగా నివాళులర్పించారు. శివాలయంవద్ద ఉన్న మండపం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి తమ బాధను వ్యక్తం చేశారు. మండపం వద్ద జమున చిన్నప్పుడు అనేక కార్యక్రమాలలో నాట్యం చేశారని ప్రస్తుతం ఆ ప్రదేశంలోనే సమస్మరణ సభ నిర్వహిస్తున్నామని విచారం వ్యక్తం చేశారు. శివాలయంలో ఆమె నవగ్రహాలు ప్రతిష్టించిన ప్రదేశం ప్రక్కనే ఈ సమస్మరణ సభ నిర్వహించారు. ఎప్పుడు గ్రామానికి వచ్చిన స్థానిక విషయాలను అడిగి తెలుసుకునే వారని రైతుల స్థితిగతులను గురించి ఆరా తీసేవారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం గాంధీ జే సుబ్బారావు ,గద్దె వాసు,పాల బాబు, పి నాగయ్య ఎన్ రవి ఎన్ నాం ఎస్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

జమునకు నివాళులర్పిస్తున్న సొసైటీ బృందం



జమునకు నివాళులర్పిస్తున్న గ్రామ ప్రజలు

సిఎం పర్యటనతో చిరువ్యాపారులకు ఇక్కట్లు

వ్యాపారాల బండ్లను పెట్టొదని ఆంక్షలు

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- వినుకొండ: జగనన్న చేదోడు నాలుగో విడత కార్యక్రమంలో భాగంగా ఈనెల 30వ తేదీన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వినుకొండ పర్యటన చిరు వ్యాపారులను కష్టాలకు గురిచేసిందని సిపిఎం నాయకులు కే.హనుమంత్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం పర్యటన సందర్భంగా గత నాలుగు రోజులుగా వినుకొండలో హడావుడి నెలకొందని, హెలిప్యాడ్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్, సభా ప్రాంగణం వెల్లటూరు రోడ్ లోని ఎమ్మెల్యే ప్రైవేటు స్థలంలో ఏర్పాటు చేస్తూ అధికారికంగా ప్రకటించిన నాటినుండి అధికారులు, పాలకులు ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో జూనియర్ కాలేజీ ముందు ఉన్న చిరు వ్యాపారులను తొలగించడం, వెల్లటూరు రోడ్డులో చిన్న చిన్న వ్యాపారుల షాపులు తొలగిస్తూ నిర్మాణాలు కూల్చివేసి రోడ్డుకు ఇరువైపులా చదును చేయడం వలన వ్యాపారులు ఇబ్బందులకు గురై నష్టపోతున్నారని అన్నారు. స్థానిక నరసరావుపేట రోడ్డులో కూడా చిరు వ్యాపారుల షాపులను తొలగించారని అన్నారు. అంతేకాకుండా రోడ్డుపై కాయల బండ్ల వ్యాపారులను, బండ్లు పెట్టడానికి వీల్లేదని అధికారులు హెచ్చరించడంతో ఇబ్బంది పడుతున్నట్లు వివరించారు. శనివారం నుండి సోమవారం వరకు కాయల బండ్ల వ్యాపారులు బండ్లు పెట్టరాదని ఆంక్షలు విధించడంతో పండ్ల వ్యాపారులు దిగుమతులు నిలిపివేయడం జరిగిందన్నారు. ఈనెల 30వ తేదీ సోమవారం పట్టణంలో షాపులు తీయరాదని ఆంక్షలు విధించడం ఏమిటని ప్రశ్నించారు. రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారులను తొలగించడం వల్ల ఆర్థికంగా నష్టపోయారని, రోజు పండ్లు అమ్ముకొని జీవనం సాగించే కార్మికులు మూడు రోజులు నిలిపివేయడం వల్ల వారి జీవనానికి ఇబ్బంది కలుగుతుందని, పేద ప్రజలను ఇబ్బంది కలిగించే విధంగా అధికారులు, పాలకులు చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. సీఎం సభ ఏర్పాట్లు పేద ప్రజలను ఇబ్బంది కలిగించే విధంగా ఉండకూడదని ఆ విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు బొంకూరి వెంకటేశ్వర్లు, మదర్ వలి, అంగలకుదురు ఆంజనేయులు, నాసర్ బి తదితరులు ఉన్నారు.

హత్యాయత్నం కేసులో నిందితుడు అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ కె. ఆనంద్

ప్రజాశక్తి - చేబ్రోలు: హత్యాయత్నం కేసులో నిందితుడుని వడ్లమూడి అడ్డరోడ్డు వద్ద అరెస్టు చేసినట్లు చేబ్రోలు ఎస్ఐ కె. ఆనంద్ తెలిపారు. శనివారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన చేబ్రోలు మండలం వీరనాయకునిపాలెం శివారులో సపోటా తోటల దగ్గర, గ్రామానికి చెందిన తోట సాంబయ్య (59)పై, అదే గ్రామానికి చెందిన తోట గోపీనాథ్ పాత కక్షలు మనసులో పెట్టుకొని కత్తితో దాడి చేసి హత్యాయత్నం చేశాడని తెలిపారు. గాయపడిన తోట సాంబయ్య గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జరిగిన సంఘటన పై సాంబయ్య కుమారుడు తోట కొండల రాయుడు ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేశామన్నారు. నిందితుడు తోట గోపీనాథ్ పరారీలో ఉండటంతో అతని కోసం రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలించగా, 27వ తేదీ శుక్రవారం సాయంత్రం వడ్లమూడి అడ్డరోడ్డు వద్ద ముద్దాయిని అరెస్ట్ చేశామని తెలిపారు. గోపీనాథ్ హత్య నేరానికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించడం జరిగిందని తెలిపారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

ప్రజాశక్తి -నాదెండ్ల: నీళ్ల ట్యాంకర్‌ను ఢీ కొట్టి ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని గణపవరం గ్రామ ఏలూరు రోడ్‌లో శనివారం చోటు చేసుకుంది. నాదెండ్ల ఎస్ఐ ఆవుల భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం గణపవరం గ్రామానికి చెందిన బంధనాదం వేలంగిని రాజు (25) శనివారం అతని స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనంపై మద్యం మత్తులో ఆగి ఉన్న నీళ్ల ట్యాంకర్‌ను ఢీకొనటంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది . ఈ ప్రమాదంలో వేలంగిని రాజు మృతి చెందారు అతని స్నేహితుడికి గాయాలయ్యాయి. నాదెండ్ల ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

పోస్టల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి మంగళగిరి: పోస్టల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజయవాడ రీజియన్ పోస్ట్ మాస్టర్ జనరల్ సీడీఎస్ విఆర్ మూర్తి అన్నారు. నగరంలోనిహెడ్ పోస్ట్ ఆఫీస్ ఆవరణలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పోస్టల్ సిబ్బంది ప్రజలకు సత్వరమైన సేవలను అందించాలన్నారు.అసిస్టెంట్ సూపరిండెంట్ బి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గుంటూరు నార్త్ ఇన్‌స్పెక్టర్ కేఎస్‌వి వెంకటరావు, మంగళగిరి పోస్ట్ మాస్టర్ ఎం.ఎస్.రెడ్డిలతో పాటు పలువురు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు,సపోర్ట్ మాస్టర్లు, పోస్ట్ మెన్లు, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

కేబుల్ తెగి కిందపడిన లిఫ్ట్

ఇరువురికి గాయాలు

ప్రజాశక్తి-తాడేపల్లి : లిఫ్ట్ కేబుల్ తెగి లిఫ్ట్ కిందకు జారిపడిన ఘటనలో ఇరువురికి గాయాలైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఉండవల్లి సెంటర్ గెస్ట్ హౌస్ రోడ్డులో సాంబశివ భవన్ అపార్ట్మెంట్ లో ఇస్త్రీ బట్టలు ఇవ్వడానికి వచ్చిన కలిదిండి చంటి అతని కొడుకు యశ్వంత్‌లు లిఫ్టులలో మూడో ఫ్లోరు వెళ్తున్న సమయంలో లిఫ్టు మూడో ఫ్లోరు దాకా వెళ్లి లిఫ్ట్ కేబుల్ తెగిపోయింది. దీంతో ఒక్కసారిగా లిఫ్ట్ అక్కడ నుంచి కిందకు జారీ పడిపోయింది.లిఫ్ట్‌లో ఉన్న చంటి, యశ్వంత్‌లకు తీవ్ర గాయాలయ్యాయి.

ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి- నరసరావుపేట

పురపాలక స్థలాలను ఆక్రమించుకొని దుకాణాలు నిర్వహిస్తున్న వారిని ఖాళీ చేయిస్తున్నామని ఆక్రమణదారులు పురపాలక సంఘ అధికారులకు సహకరించి స్వచ్ఛందంగా ఖాళీలు చేయాలని మున్సిపల్ కమిషనర్ డి రవీంద్ర సూచించారు. శనివారం బస్టాండ్ సమీపంలో తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేసుకొని దుకాణాలు నిర్వహిస్తున్న దుకాణదారులను ఖాళీ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘం పరిధిలో ఆక్రమణ తొలగింపు పై ప్రత్యేక దృష్టి సారించామని బస్టాండ్ సమీపంలో తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారం నిర్వహిస్తున్న 5 దుకాణాలను జెసిబి సహాయంతో కూల్చి వేశామని తెలిపారు. బాధితులకు ముందస్తు నోటీసులు జారీ చేశామని అయినప్పటికీ దుకాణదారులు స్పందించకపోవడంతో 5 దుకాణాలను తొలగించామని తెలిపారు. బస్టాండ్, హర్ట్ హైస్కూల్ వద్ద ఉన్న దుకాణాలను, గుడిసెలను ఖాళీ చేయాలని నోటీసులు అందజేశామని పేర్కొన్నారు. ఆక్రమణదారులు స్పందించకపోతే వచ్చేవారం వాటిని కూడా కూల్చివేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా పట్టణంలోని దుకాణదారులు హాస్పిటల్ నిర్వాహకులు సెల్లార్స్ వినియోగించాలని ఆ దిశగా నోటీసులు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా సహకరించాలని కోరారు. పురపాలక సంఘ స్థలాలను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదన్నారు.

ఒకరు అదృశ్యం

చెరుకూరి రామకృష్ణ

ప్రజాశక్తి - చేబ్రోలు: మానసిక స్థితి సరిగా లేని తన కుమారుడు ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదని చేబ్రోలు పోలీస్ స్టేషన్‌లో చెరుకూరి వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం చేబ్రోలు మండలం, శ్రీరంగపురం గ్రామానికి చెందిన చెరుకూరి హరికృష్ణ,(23)కు మానసిక పరిస్థితి సరిగా లేదు. ఈనెల 25వ తేదీ రాత్రి ఇంట్లో నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదని, హరికృష్ణ తండ్రి వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె. ఆనంద్ తెలిపారు.

పాస్‌పోర్టు పోయినది

20-01-2023వ తేదీన పట్టాభిపురంలోని జిరాక్స్ సెంటర్ వద్ద నా పేరుతో వున్న అన్నపురెడ్డి నర్సిరెడ్డి పాస్‌పోర్టు నెం.A5287949 పోయినది. దొరికిన వారు ఈ నెంబర్ 9490440303 కు ఫోన్ చేయగలరు.

NAME CHANGE

I Esireddy Siva Koti Reddy S/o Venkateswara Reddy, R/o D.No. 7-66, Rudravaram Village, Muppalla Mandal, Guntur District, A.P. have changed my SurName Isireddy Siva KotiReddy for All future purpose due to some Aadhar, Driving Licence Reasons.

బంగారం మాయంపై పోలీసుల విచారణ

ప్రజాశక్తి -సత్తెనపల్లి రూరల్

యూనియన్ బ్యాంకులో బంగారం మాయమైన విషయం పై పోలీసులు శనివారం విచారణ చేపట్టారు. సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో పోలీసులు యూనియన్ బ్యాంకు ఉన్నతాధికారులతో కలిసి బ్యాంకును పరిశీలించారు. బ్యాంకులో బంగారం తనఖా పెట్టి ఋణాలు తీసుకున్న ఖాతాదారులను విచారించారు. డబ్బులు కట్టి బంగారం తీసుకోని ఖాతాదారుల నుండి స్టేట్ మెంట్ రికార్డు చేశారు. బ్యాంకు మేనేజర్ నాగేశ్వరరావు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టగా బ్యాంకులో సీసీ కెమెరాలు పనిచేయక పోవటాన్ని పోలీసులు గుర్తించారు. గోల్డ్‌లోనుకు సంబంధించిన అప్లికేషన్లు కూడా మాయమైనట్లు సమాచారం. బ్యాంకు అధికారులు వీరభద్రరావు, యుగంధర్ తదితరులు గోల్డ్ లోను రికార్డులను తనిఖీ చేస్తున్నారు. రూరల్ సిఐ రామిశెట్టి ఉమేష్ పట్టణ సిఐ యు.శోభన్ బాబు, పెదకూరపాడు సిఐ వీరాస్వామిలు రూరల్ ఎస్ఐ ఆవుల బాలకృష్ణలు విచారణలో పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL FAMILY JUDGE VIJAYAWADA
FCOP NO: 1144/2021

Between:-

కాటబత్తుని గౌతమ్‌బాబు ...పిటిషనర్

మరియు

తమ్మిశెట్టి సుప్రిత ...రెస్పాండెంట్

శ్రీమతి తమ్మిశెట్టి సుప్రిత,W/o కాటబత్తుని గౌతమ్‌బాబు, D/o T.వసంత కుమార్, Dr.No:11-4 టి.ఆర్.కె. స్ట్రీట్, పాత మంగళగిరి, గుంటూరు జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో మీరు రెస్పాండెంట్ అయి ఉన్నారు.మీ హాజరు నిమిత్తము వాయిదా ది.15-02-2023న అయి ఉన్నది. ఆ రోజున మీరు పైన తెలిపిన కోర్టు వారి సమక్షములో ఉ॥10.30ని॥లకు హాజరు కావలసి ఉన్నది. అట్లు హాజరు కాని పక్షమున పై పిటిషన్‌ను శ్రీకోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(By Court Order)

కాటబత్తుని గౌతమ్‌బాబు
పిటిషనర్.

విజయవాడ:
25-01-2023

మహారాజశ్రీ మోటార్ ఆక్సిడెంట్ క్లైమ్స్ ట్రిబ్యునల్ మరియు 1వ అదనపు జిల్లా జడ్జి విజయనగరం యం.ఓ.పి. 193/2020

శ్రీమతి. మాతల కనక మహా లక్ష్మి ....పిటీషనరు

మరియు

నల్లపాటి యాకూబ్ మరియు తదితరులు ....రెస్పాండెంటులు

అడ్రస్సు :

ప్రతివాది–2 : నంబుల వెంకట రామ కోటేశ్వర రావు, తండ్రి నంబుల వెంకట అప్పరావు, ఏ.పి. 07 టి.జె 1567 నెంబరు గల వేను ఓనరు, డోరు నెం. 1-4-39, రంగా కాలనీ, సంత్తెనపల్లి టౌన్, గుంటూరు జిల్లా,

నోటీసు

పైన తెలిపిన ఓ.పి. నంబరు, మోటార్ వెహికల్ ఆక్సిడెంట్ కేసులో పిటీషనరు దాఖలు చేసిన పిటిషనులో 2వ రెస్పాండెంటు కోసం **తే.15-02-2023ది.** నాటికి ఈ నోటీసును ప్రచురించ చేయబడినది గమనించండి. పై కోర్టులో పైన పేర్కొన్న తేదీలో **ఉదయం 10-30 గంటలకు** మీరు వ్యక్తిగతంగా గాని లేదా మీ న్యాయవాది ద్వారా గాని హాజరు కావలెను. మీరు పైన తెలిపిన తేదీలో హాజరు కాకపోయిన ఎడల, పై విషయం ఎక్స్ పార్టీ గా నిర్ణయించబడునని ఈ నోటీసు మూలముగా తెలియపరచడమైనది.

పి.వి.ఎస్.రాజు,
పిటీషనరు తరపు న్యాయవాది,
విజయనగరం

Notice

IN THE COURT OF THE HON'BLE PRL.SENIOR CIVIL JUDGE - GUNTUR
I.A.No:45/2023 in O.S.No: 358/1995

Between:

P.Saraswathi ...Petitioner/Plaintiff

And

V.Ranganayakamma@Satyavathi(Died) & Others ...Respondents/Defendants

To,

R-3/D-3: Vepuri Seshagiri Rao, S/o. Janardhana Rao,

R-4/D-4: Vepuri Srinivasa Rao, S/o.Janardhana Rao,

R-5/D-5: Vepuri Siva Rama Krishna Prasad, S/o.Janardhana Rao,

R-7/D-7: Vepuri Aruna Jyothi, D/o.Janardhana Rao, All are R/o.Door No:8-8-113,3rd line Nehru Nagar, Guntur.

పై నెంబరు దావాలోని **I.A.No:45/2023** లో రెస్పాండెంట్/ ప్రతివాదులు అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయునది శ్రీ కోర్టు వారు ది: 02-02-2023 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:02-02-2023

P.S.David George,
పిటీషనర్/వాది తరపు అడ్వకేట్,
గుంటూరు, సెల్:80198 46219

మహారాజశ్రీ పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఏ.నెం. 550/2022, ఓ.యస్.నెం.98/2022

Between:

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పొన్నూరు, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజరు ...వాది.

ఎదిరి

1వ కొమ్ము బంగారు బాబు కొలు గ్రూపు, కొండముర్తి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ కన్వీనరు, కొమ్ము నిర్మల.

2.కొమ్ము బంగారు బాబు కొలు గ్రూపు, కొండముది, రిప్రజెంటెడ్ బై ఇట్స్ కో-కన్వీనరు, కొమ్ము కళ్యాణి. 3.కొమ్ము నిర్మల, 4.కొమ్ము కళ్యాణి, 5.కొమ్ము మధుబాబు, 6.తెనాలి నారాయణరావు,

7. కారెద్దసాయికృష్ణ ...ప్రతివాదులు.

టు,

1వ ప్రతివాది : కొమ్ము బంగారు బాబు కొలు గ్రూపు, కొండముది, రిప్రజెంటెడ్ బై ఇట్స్ కన్వీనరు, కొమ్ము నిర్మల, భర్త: జాన్, వయస్సు 45 సం॥, హిందువు, వ్యవసాయం, కొండముది గ్రామము, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా.

2వ ప్రతివాది : కొమ్ము బంగారు బాబు కొలు గ్రూపు, కొండముది, రిప్రజెంటెడ్ బై ఇట్స్ కో-కన్వీనరు, కొమ్ము కళ్యాణి, భర్త: సురేష్, బాబు, వయస్సు 43 సం॥, హిందువు, వ్యవసాయం, కొండముది గ్రామము, పొన్నూరు (మం), గుంటూరు జిల్లా.

3వ ప్రతివాది : శ్రీమతి కొమ్ము నిర్మల, భర్త: జాన్, వయస్సు 45 సం॥ హిందువు, వ్యవసాయం, కొండముది గ్రామము, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా..

4వ ప్రతివాది:శ్రీమతి కొమ్ము కళ్యాణి, భర్త సురేష్ బాబు, వయస్సు 43 సం॥ హిందువు, వ్యవసాయం, కొండముది గ్రామము,పొన్నూరు (మం), గుంటూరు జిల్లా.

6వ ప్రతివాది : శ్రీ తెనాలి నారాయణరావు, S/o. ఆదాం, వయస్సు 49 సం॥ హిందువు, వ్యవసాయం, కొండముది గ్రామము, పొన్నూరు (మం), గుంటూరు జిల్లా.

పై నంబరుగల దావాలో వాది, ప్రతివాదుల నుండి లోను బాకీపడుట నిమిత్తమై దావా దాఖలు చేయగా సదరు దావాలో వాది ప్రతివాదులకుగాను శ్రీ కోర్టువారి ద్వారా నోటీసులు పంపినను 1 నుండి 4 మరియు 6వ ప్రతివాదులు గ్రామములో వుండి కూడా నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున సదరు 1 నుండి 4 మరియు 6వ ప్రతివాదులపై శ్రీ కోర్టువారు సబ్ స్టీ ట్యూట్ సర్వీసెస్/పేపరు పబ్లికేషన్ ద్వారా (ప్రజాశక్తి) తెలియచేయమని ది.03-02-2023కి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం 10.30 గంటలకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయముగాగాని, లేదా న్యాయవాది ద్వారాగాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనిచో శ్రీ కోర్టువారు మీ పరోక్షంలో తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా తేది: 03-02-2023.

పొందుగల జయరాజ్,
అడ్వకేట్ & నోటరీ,
మార్కెట్ సెంటర్,
పొన్నూరు-522124,
సెల్: 9849544793,

మరింత బాధ్యతగా పనిచేస్తా

ఉత్తమ సబ్‌రిజిస్ట్రార్ పల్లపు ప్రశాంతి

ప్రజాశక్తి-మాచర్ల

అవార్డును గీటురాయిగా తీసుకుని మరింత బాధ్యతగా పనిచేస్తానని ఉత్తమ సబ్‌రిజిస్ట్రార్ అవార్డు పొందిన పల్లపు ప్రశాంతి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సబ్ రిజిస్టార్‌గా అవార్డు అందుకున్న ఆమెను శ్రీ రామకృష్ణా సేవా సమితి కన్వీనర్ మెట్టు గోవిందరెడ్డి, తదితరులు శనివారం కలిసి అభినందించారు. ఆమెకు శాలువ కప్పి సన్మానించారు.గోవిందరెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులోనే ఆమె ఈ అవార్డు అందుకోవడం హర్షణీయ మన్నారు. అంకితభావంతో పనిచేసే వారికి అవార్డులు దక్కుతాయని అన్నారు.. సబ్ రిజిస్ట్రార్‌గా ఆమె మరిన్ని ఉత్తమ సేవలు అందించాలని, ఉన్నత స్థానాలను అందుకోవాలని ఆకాంక్షించారు. ప్రశాంతి మాట్లాడుతూ సమిష్టి కృషి వల్లే తనకు ఈ అవార్డు దక్కిందన్నారు. ఆవార్డును బాధ్యతగా తీసుకోని మరింత అంకిత భావంతో పనిచేస్తామని చెప్పారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకబహుమతులు

ప్రజాశక్తి-విజయపురిసౌత్

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10 తరగతులలో పది సెక్షన్లలో సమ్మెటివ్-1లో ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను పూర్వ విద్యార్థులు శనివారం అందజేశారు. ఆయా సెక్షన్లలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు వరు సగా రూ.2,000, రూ.1,500, రూ.1,000 చొప్పున మొత్తం రూ.45 వేలను పూర్వ విద్యార్థులు సైదా, పి.రాజ వర్ధన్, రాజేంద్రప్రసాద్, రామ్మూర్తి, రిటైర్డ్ ఎంఈవో హరినాధ బాబు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిం చిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థు లకు పూర్వ విద్యార్థులు నగదు బహుమతులను అంద జేశా రు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఐ.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఆనందబాబు, కె. కోటేశ్వరావు, మల్లికార్జున రావు, జయేంద్రబాబు, ఆశాలతాబాయి, యు.లక్ష్మి పాల్గొన్నారు.

పంటకు మేలు చేసే మిత్ర పురుగులు

ప్రజాశక్తి-బెల్లంకొండ

మండలంలోని నాగిరెడ్డి పాలెంలో పొలంబడి నిర్వ హించారు. మండల వ్యవసాయ శాఖాధి కారి డి.కృష్ణయ్య మాట్లాడుతూ పంటకు మేలు చేయు మిత్ర పురుగుల సంరక్షణ కోసం, ఎర పంటలుగా వరి పొలం గట్లపై జొన్న, మొక్క జొన్న, అలసందలు, ఆవాలు నాటడంపై వివరించారు. కలుపు నివారణకు వరినాటు అయిన మూడు నుండి ఐదు రోజుల్లోగా ప్రిటిలాక్లోర్ 600 మి.లీ, 20 కిలోల ఇసుకలో కలిపి నేలలో పలుచగా తేమతో ఉండేలా సమా నంగా వెద జల్లాలని సూచించారు. ఆర్‌బికెలలో పనిచేసే అధికారులు, వ్యవసాయ, ఉద్యానసహాయకులు,ఎంపిఇఒలు పాల్గొన్నారు.

విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో పోరాటం

ప్రత్యేక హోదా సాధన కమిటీ కన్వీనర్ చలసాని శ్రీనివాసరావు

రాష్ట్ర జాతాకు అపూర్వ స్వాగతం

ప్రజాశక్తి - నరసరావుపేట

ప్రత్యేక హోదాపై తిరుపతి వెంకన్న సాక్షిగా మాట్లాడిన ప్రధాని మోడీ కేంద్రంలో 8 ఏళ్లు గడుస్తున్నా ప్రత్యేక హోదాపై ఎక్కడ మాట్లాడకుండా విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ప్రత్యేక హోదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూపురం నుండి ఇచ్ఛాపురం వరకు చేపట్టిన సమర యాత్ర ప్రచార జాత శనివారం బాపట్ల జిల్లా అద్దంకి నుండి పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటకు చేరుకుంది. ఈ సందర్భంగా విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రచార జాతకు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక బస్టాండ్ దగ్గర నుండి పట్టణంలోని ఏంజెల్ టాకీస్ వద్దగల ధర్నా చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. గడియార స్తంభం సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి చలసాని పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఆంజనేయరాజు అధ్యక్షతన సభ నిర్వహించారు. సభలో చలసాని మాట్లాడుతు రాష్ట్ర ప్రజల కోసం భావితరాల కోసం యువత కోసం నీతి నిజాయితీతో నిబద్ధతతో చేస్తున్న యాత్రే కానీ ఎటువంటి స్వార్థ ప్రయోజనాలు లేవని తెలిపారు. రాష్ట్రంలో పలు యాత్రలు తమ అధికారం, స్వార్థ ప్రయోజనాలకోసం జరుగుతున్నాయని విమర్శించారు. యువగళం పేరుతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న పాదయాత్ర లో, వారాహి పేరుతో జనసేన అధ్యక్షులు చేస్తున్న యాత్రలో ప్రత్యేక హోదా మాట్లాడాలని అవసరమైతే పవన్ కళ్యాణ్ బిజెపితో తెగతెంపులు చేసుకోవాలని హితవుపలికారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా విభజన హామీల అమలు అవ్వకపోతే భావితరాలు దెబ్బతింటాయని బిజెపి ప్రభుత్వం చేసిన నమ్మకద్రోహాన్ని ప్రచారం చేసేందుకే ఈ రాష్ట్ర వ్యాప్త సమర యాత్రకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ మోడీకి దేశ ప్రయోజనాలు ముఖ్యమా కార్పొరేట్ లు ముఖ్యమా ఆలోచించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. హోదా అమలు జరిగితే అనువైన వనరులు ఉన్న నేపథ్యంలో రాష్ట్రంలో పరిశ్రమలు వస్తాయని పరిశ్రమలకు రాయితీలు వస్తాయని దీంతో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. దేశ అభివృద్ధికి కారణమైన అంశాలు ప్రక్కన పెట్టి ప్రణాళిక సంఘాలు రద్దుచేసి నీతి ఆయోగ్ పేరు చెప్పి విభజన హామీలు విస్మరించారన్నారు. 11 యూనివర్సిటీలు ఇస్తామని ఒక యూనివర్సిటీ కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తున్నప్పటికీ కేసుల భయంతో కేంద్రాన్ని ప్రశ్నించలేని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో పార్లమెంట్లో చరిత్రలో ఎరుగని విధంగా అధిక సీట్లు సంపాదించారని అయినప్పటికీ ప్రయోజనం లేదని ఎద్దేవా చేశారు. సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ కేసులు మాఫీ కోసం సిబిఐ చురుగ్గా వ్యవహరించకుండా ఉండటం కోసం ప్రశ్నించకపోతే రాష్ట్ర ప్రజలు ప్రయోజనాలు ఏమవుతాయని ప్రశ్నించారు. రాబోయే కాలంలో ప్రజలు విద్యార్థి ప్రజా సంఘాలను ఐక్యం చేసి పోరాటాలు ఉధతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు, కార్యదర్శి లెనిన్ బాబు, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్, కార్యదర్శి గనిరాజు, ఏ.ఐ.ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర, కార్యదర్శి శివారెడ్డి , పల్నాడు జిల్లా కన్వీనర్ సుభాని, సిపిఎం నాయకులు అనుముల లక్ష్మీశ్వర్ రెడ్డి, ఈవూరి మస్తాన్ రెడ్డి, కామినేని రామారావు, సిలార్ మసూద్, మస్తాన్వలి, ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా అధ్యక్షులు కె సాయి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కారుచోళ నవిత, నాయకులు సిద్దు, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చలసాని శ్రీనివాస్

మాట్లాడుతున్న గుంటూరు విజయకుమార్

జిఒ 145ను ఎందుకు రద్దు చేశారు?

- పల్నాడు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం
- ఆర్థికంగా వెనుక బడిన వారికి ఇళ్ల స్థలాలు అవసరం లేదా?
- వ్యవసాయభూములను వ్యవసాయేతర భూములుగా మార్చొద్దు
- ప్రభుత్వం వైఖరి మారకపోతే ప్రత్యక్ష ఆందోళన

ప్రజాశక్తి-నరసరావుపేట

జి.ఒ.నంబరు145ను ఎందుకు రద్దు చేశారో ప్రజలకు జవాబు చెప్పాలని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి అనుముల లక్ష్మీశ్వరరెడ్డి ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. పల్నాడు విజ్ఞాన కేంద్రంలో శనివారం ఆయన మాట్లా డుతూ ప్రైవేట్ అక్రమ వెంచర్లలో ఐదు శాతం స్థలాన్ని ఆర్థికంగా వెనుకబడిన తర గతుల (ఈడబ్ల్యూఎస్) వారికి రిజర్వ్ చేయాలని 2021లో జారీ చేసిన జిఒ 145ను ప్రభు త్వం రద్దు చేస్తూ ఇటీవల జి.ఓ ఎం.ఎస్ నెం.13 ఇచ్చిందని అన్నా రు. దీని ప్రకారం చూస్తే ఆర్థికంగా వెనుక బడిన వారికి ఇళ్ల స్థలాలు అందుబాటులో ఉండాల్సిన అవసరం లేదని ప్రభుత్వం భావిస్తోందా అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం అభివృద్ధి చేసేందుకే ఈ పని చేశామని ప్రభుత్వం చెబుతోందని, రియల్ ఎస్టేట్ అభివృద్ధి అంటే, అది ఓ గాలి బుడగ లాంటిదని, ఏ క్షణమైనా పేలిపోతుందని అన్నారు. పల్నాడు జిల్లాలో అనేక ప్రాంతాల్లో 35 నుండి 40 బస్తాలు దిగుబడి వచ్చే భూముల వరి సాగులో వస్తున్న నష్టాల నేపథ్యంలో రెండు,మూడు బస్తాల కౌలుకు కూడా రైతులు ముందుకు రావడంలేదని చెప్పారు.

ఈ విధంగా భూములు పడావుగా పడి వ్యవసాయ ఉత్పత్తి తగ్గిపోతుంటే, భూములు రేట్లు ఎలా పెంచుతున్నారని ప్రశ్నించారు. ఈ ఖరీఫ్‌లో 2 లక్షల ఎకరాల భూమి ఏ పైరు వేయకుండా పడావు పడితే, ప్రభు త్వం దాన్ని గురించి పట్టించుకోవడం లేదని విమర్శించారు. మరోవైపు వ్యవ సాయ భూమిని ఏ నిబంధనలూ పాటించకుండా, అడ్డగోలుగా రియల్ ఎస్టేట్ వెం చర్లు వేస్తుంటే ప్రభుత్వం గుడ్లు అప్పగించి చూస్తోందని దుయ్యబట్టారు. ఇప్పటికే పల్నాడు జిల్లాలో ఎలాంటి అనుమతులు లేకుండా లక్ష ఎకరాల్లో రియల్ ఎస్టేట్ వెం చర్లు వేశారని, ఇలా అడ్డగోలుగా వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మారుస్తుంటే నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం, వాటిని ప్రోత్స హిస్తామనడం శోచనీయ మన్నారు.

వ్య.కా.స. జిల్లా కార్యదర్శి లక్ష్మీశ్వరరెడ్డి

రియల్ ఎస్టేట్ వెంచర్లు ఇన్ని అవసరమా అనే విషయమై ప్రభుత్వం పరిశీలించాలని అన్నారు. ఇటీవల కాలంలో అపార్టుమెంట్‌ల సంస్కృతి వచ్చిందని, అటువంటప్పుడు తక్కువ భూమిలోనే ఎక్కువ మందికి నివాసం కల్పించగల అవకాశం పెరిగిందని, అయినప్పటికీ వ్యవసాయ భూమిని అనవసరంగా ఎందుకు రియల్ ఎస్టేట్ వెంచర్లుగా వేసి బంగారం బిస్కెట్లుగా మారుస్తున్నారని ప్రశ్నించారు. బంగారం బిస్కెట్లు తినడానికి, తాగడానికి పనికి రావని, కేవలం డబ్బు దాచుకోవడానికి మాత్రమే ఉపయోగిస్తారని అన్నారు. వ్యవసాయం చేసి ఉత్పత్తి పెంచడానికో, లేక ఇల్లు కట్టుకొని నివాసం ఉండేందుకో ఉపయోగించాల్సిన భూమిని, బంగారు బిస్కెట్లుగా మార్చి కేవలం డబ్బు దాచుకునే వస్తువుగా మారుస్తున్నా రంటూ దుయ్యబట్టారు. మరోవైపు, ప్రభుత్వం పల్నాడు జిల్లా మొత్తాన్ని పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలోకి తీసుకొచ్చిందని, ఇది కేవలం ప్రజలపై పన్నుల భారాలు పెంచడానికేనని విమర్శించారు.

ప్రజలకు దీని వల్ల ఒరిగేదేమీ లేదని ఇప్పటికే దాచేపల్లి, గురజాలను మున్సిపాలిటీలుగా మార్చి నందువల్ల అక్కడ వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకం లేకుండా పోయిం దని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా పట్టణీకరణ పేరుతో వ్యవసాయ భూము లను వ్యవసాయేతర భూములుగా మార్చటాన్ని వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని అన్నారు. ప్రభుత్వం ఇదే వైఖరిని కొనసాగిస్తే ఈ విషయంపై తమ సంఘం ప్రత్యక్ష ఆందోళనకు దిగుతుందని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

హోదా ఇచ్చే వరకూ పోరాటం

యువజన, విద్యార్థి సంఘాల సమరయాత్రలో నేతలు - గుంటూరులో యాత్రకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-గుంటూరు

ప్రత్యేక హోదా ఆంధ్రప్రదేశ్ ప్రజల హక్కు అని, దానికి సాధించుకునే వరకూ విద్యార్థులు, యువత పోరాటం చేయాలని యువజన, విద్యార్థి సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. ప్రత్యేక హోదా సాధన, విభజన హామీల అమలు కోసం విద్యార్థి, యువజన సంఘాలు హిందూపురం నుండి ఇచ్ఛాపురం వరకూ చేపట్టిన బస్సు యాత్ర శనివారం గుంటూరు వచ్చింది. ఈ సందర్భంగా స్థానిక పాతబస్టాండ్ వద్ద యాత్రకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆంధ్రా క్రైస్థవ కళాశాల వరకూ ర్యాలీ నిర్వహించి, అనంతరం కాలేజి ఆడిటోరియంలో సభ నిర్వహించారు. స్థానిక హిందూ కాలేజి వద్ద సిపియం, సిపిఐ, కాంగ్రెస్, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు యాత్రకు సంఘీభావం తెలిపి, ర్యాలీలో పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎమ్.కిరణ్, ఎఐవైఎఫ్. జిల్లా అధ్యక్షులు జె.చైతన్యకుమార్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ప్రత్యేక హోదా సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని కేంద్రం మోసం చేసిందన్నారు. హోదా లేక 8 ఏళ్లుగా రాష్ట్రం అభివద్ధికి నోచుకోలేదన్నారు. విభజ సందర్భంగా ఇచ్చిన హామీలు జరిపి వుంటే రాష్ట్రంలో ఉన్నత విద్యా సంస్థలు, పరిశ్రమలు వచ్చి ఉద్యోగాలు వచ్చేవి అన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రత్యేక హోదా వస్తే పరిశ్రమలు వస్తాయని, కొత్త యూనివర్శిటీలు, విద్యాసంస్థలు వస్తాయన్నారు. కానీ రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు అన్నీ దీని గురించి మాట్లాడట్లేదన్నారు. నాడు అధికారంలోకి రావడానికి వైసిపి మాకు 25 ఎంపిలు ఇస్తే హోదా తెస్తామని నమ్మించి, హోదాపై నోరు మెదపట్లేదన్నారు. అన్ని పార్టీలు

మాట్లాడుతున్న చలసాని శ్రీనివాసరావు

హోదా కోసం కలిసి కట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో 50 లక్షల మంది నిరుద్యోగులు న్నారని, వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పించటానికి ప్రత్యేక హోదా ద్వారా వచ్చే పరిశ్రమలతోనే సాధ్యమన్నారు.

సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్.బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా 5 కాదు 10 ఏళ్ల కావాలని పార్లమెంట్ సాక్షిగా చెప్పిన బిజెపి అధికారంలోకి వచ్చి 8 ఏళ్ల అవుతున్నా ఇంత వరకూ హోదా ఇవ్వలేదన్నారు. హోదాపై కేంద్రాన్ని ప్రతి ఒక్కరూ నిలదీయాలని, రాష్ట్రానికి ఇచ్చిన హామీలపైనా చర్చ చేయాల్సిన అవసరం ఉందన్నారు. కడప ఉక్కు, రాజధాని, పోలవరం నిర్మాణాలకు నిధులు, విశాఖ రైల్వే జోన్ వంటి విభజన హామీలు ఏవీ అమలు చేయలేదన్నారు. విశాఖ ఉక్కును అమ్మితే ఊరుకోబోమని హెచ్చరించారు. అధికార, ప్రతిపక్షాలు మోడివైపు ఉంటారో, ప్రజలవైపు ఉంటారో తేల్చుకోవాలన్నారు. సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ హోదా వస్తేనే యువతకు, విద్యార్థులకు ఉద్యోగాలు వస్తాయన్నారు. ఢిల్లీని తలదన్నే రాజధాని నిర్మాణానికి సహకరిస్తామని చెప్పిన మోడీ, రాజధానికి చెంబుడు నీళ్ళ, పిడికెడు మట్టి ఇచ్చి మోసం చేశారని విమర్శించారు. హోదా రాకుండా అడ్డుకుంటున్న బిజెపిని ప్రతి ఒక్కరూ నిలదీయాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర మోడీ, అమిత్‌షాలు దేశ సంపదను అంబాని, అదానీలకు కట్టబెడుతూ, ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. ప్రత్యేక హోదా కాదు, ప్రత్యేక ప్యాకేజి ఇస్తామని చెప్పిన సందర్భంలో దానిని పాచిపోయిన లడ్డు అని ఒకరు, కాదు ప్రత్యేక హెూదానే కావాలని అన్న నాటి ప్రతిపక్ష పార్టీలు నేడు కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయట్లేదని ప్రశ్నించారు. సభలో కాంగ్రెస్ సిటీ అధ్యక్షులు ఎస్.కె.హస్మన్, జనసేన సిటీ అధ్యక్షులు కిశోర్ కుమార్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రాము, జి.రామన్న, ఎ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రాజేంద్ర, లెనిన్‌బాబు, ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్న కుమార్, పి.డి.యస్.యు రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్ష, కార్యదర్శులు గనిరాజు, బాస్కర్, ఎ.ఐ.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జాన్సన్‌బాబు, శివారెడ్డి ప్రసంగించారు. కార్యక్రమంలో డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి వై.కష్ణకాంత్, ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు ఎమ్.బాలాజి, ఎ.ఐ.వై.ఎఫ్ జిల్లా కార్యదర్శి వలి, ఎ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి నాసర్‌జీ, ఎస్.ఎఫ్.ఐ నాయకులు అఖిల్, రూపస్ తదితరులు పాల్గొన్నారు.

సభలో పాల్గొన్న విద్యార్థి, యువకులు

మాట్లాడుతున్న సిపిఎం నేత సిహెచ్ బాబూరావు

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

నేడు కార్మిక, రైతు సంఘాల జిల్లా సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

బిజెపి విధానాలకు వ్యతిరేకంగా రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు, పాతగుంటూరులోని సిఐటియు కార్యాలయంలో నిర్వహిస్తున్న జిల్లా సదస్సును జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఆయా సంఘాల సమావేశం శనివారం బ్రాడీపేటలోని రైతు సంఘం కార్యాలయంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద, కార్మిక వర్గాలపై తీవ్రమైన భారాలను మోపుతున్నాయన్నారు.నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం పెద్ద ఎత్తున పోరాడిందని, వారికి కార్మిక వర్గం అండగా నిలిచిందన్నారు. కార్మిక చట్టాలు రద్దుచేస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికుల కనీస హక్కులు కూడా లేకుండా చేస్తుందని మండిపడ్డారు. విద్యుత్ ప్రైవేటీకరణకు అనుగుణంగా గహ విద్యుత్తు, వ్యవసాయ కనెక్షన్లపై భారాలు మోపటానికి ప్రణాళికలు రచిస్తుందన్నారు. ఆయా విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గం, రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతుల సమస్యలపై ఐక్యంగా పోరాడటానికి ఉమ్మడి జిల్లా సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు, కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు యం.నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

ఎస్ఇ విజయకుమార్‌కు ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ వినతి

ప్రజాశక్తి - తుళ్లూరు

పెండింగ్ పెయిడ్ హాలిడేస్ (పండుగ సెలవులు, పర్వదినాలు, ప్రభుత్వ సెలవు దినాల్లో విధులు నిర్వహించినందుకు గాను ఇవ్వవలసిన పెండింగ్ వేతనాలు) తక్షణమే ఇవ్వాలని, పది సంవత్సరాల ఇంక్రిమెంట్లు ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ కి అమలు చేయాలని కోరుతూ విద్యుత్ సిఆర్‌డిఎ సర్కిల్ ఆపరేషన్ ఎస్.ఇ విజయ్ కుమార్‌కు శనివారం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు వినతిపత్రం అందజేశారు. ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ కు 2018 నుండి వేతనంతో కూడిన పండగ సెలవులలో విధులు నిర్వహించినందుకు గాను ఇవ్వాల్సిన పెండింగ్ పెయిడ్ హాలిడేస్ లను వెంటనే ఇవ్వాలని ఎస్ఇని కోరారు. సీపీడీసీఎల్ పరిధిలో పది సంవత్సరాల ఇంక్రిమెంట్ అమలు నిలిపివేసిన ఉత్వర్వులను వెంటనే ఉపసంహరించుకొని కార్మికులకు న్యాయం జరిగే విధంగా చూడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఇని నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బి లక్ష్మణరావు, అధ్యక్షులు జి.పవన్ కుమార్, పల్నాడు జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి బాలకష్ణ, నాయకులు షేక్. జానీ భాషా పాల్గొన్నారు. పెయిడ్ హాలిడేస్ వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎస్ ఇ నాయకులకు హామీ ఇచ్చారు.



ఎస్ ఇ విజయ్‌కుమార్ కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

రాష్ట్ర స్థాయి కవితల పోటీల్లో ఆళ్లకు ద్వితీయ స్థానం

ప్రజాశక్తి-తెనాలి

పట్టణానికి చెందిన కవి, రచయిత, వృత్తిరీత్యా ఆర్టీసి కండక్టరైన ఆళ్ళ నాగేశ్వరరావు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన కవితల పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల పరిధిలో ప్రదన్య సాహితీ వేదిక 'మా భారత దేశం' అంశంపై కవితలను ఆహ్వానించింది. పోటీల్లో 'నా దేశం' శీర్షికన ఆళ్ళ నాగేశ్వరరావు పంపిన కవిత ద్వితీయ స్థానం పొందినట్లు సంస్థ నిర్వాహకులు వాట్సాప్ ద్వారా ప్రశంసాపత్రాన్ని పంపినట్లు నాగేశ్వరరావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావును పట్టణానికి చెందిన పలువురు సాహితీ వేత్తలు అభినందించారు.

శివశంకర్‌ను సన్మానిస్తున్న యాజమాన్యం

కిట్స్ విద్యార్థులకు మోటివేషన్ తరగతులు

ప్రజాశక్తి-గుంటూరు

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో సిఎస్‌సి విద్యార్థులకు ఆర్టిఫీషియల్ అండ్ ఇంటెలిజెన్స్ రెండో సంవత్సరం విద్యార్థులకు ట్రాన్స్‌ఫర్మేషన్, సెల్ఫ్ అండ్ రిలేషన్‌షిప్‌పై రెండ్రోజులపాటు నిర్వహించిన మోటివేషన్ తరగతులు శనివారం ముగిశాయి.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కో ఫౌండర్ సోషల్ ఇంపాక్ట్ సొల్యూషన్స్ శివశంకర్ కంతేటి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు వారి జీవితంలో జరిగే సంఘటనల నుండి వారిని వారు మార్చుకొని, ఏవిధంగా ఉన్నత శిఖరాలకు చేరాలి అనే విషయాలను సూచించారు. కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా అభివృద్ధి చెందటానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కళాశాల సెక్రెటరీ కోయి శేఖర్ మాట్లాడుతూ మానసికంగా దృఢంగా ఉండే విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకుంటారని చెప్పారు. కార్యక్రమంలో కాలేజి డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.హరిబాబు, విభాగాధిపతి డాక్టర్ జి.మురళి పాల్గొన్నారు.

మొబైల్ వాహనాలతో పశువైద్యం

మాజీ మంత్రి ప్రత్తిపాటి సుచరిత

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

ప్రకృతి వైపరీత్యాలతో పంటలు దెబ్బతిని నష్టపోతున్న రైతులు పశుసంపదను పెంపొందించుకొని వాటి ద్వారా ఆదాయం పొందాలని ముఖ్యమంత్రి రైతుల కోసం ఎక్కడా లేనివిధంగా సంచార పశు వైద్య మొబైల్ వాహనాలను ఏర్పాటు చేయటం రైతుల పాలిట వరం అని మాజీ మంత్రి పత్తిపాడు శాసనసభ్యురాలు మేకతోటి సుచరిత అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయం వద్ద పెదనందిపాడు మండలానికి మంజూరైన పశు వైద్య మొబైల్ వాహనాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో పత్తిపాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ ఖాసిం, ఉప ఎంపీపీ షేక్ ఖాసింబి, సర్పంచ్ దాసరి పద్మారావు, సంస్కృత విభాగం రాష్ట్ర నాయకులు చెరుకూరి సాంబశివరావు పశుసంవర్ధక శాఖ ఏడిఏ శ్రీనివాసరావు పలువురు పశువైద్యాధికారులు పాల్గొన్నారు. అనంతరం మాజీ మంత్రి సుచరిత పెదనందిపాడులో నూతనంగా నిర్మించిన సాయి అన్న పూర్ణాలయం భవనాన్ని సందర్శించారు.

సిఎం పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

ప్రజాశక్తి-వినుకొండ

జగనన్న చేదోడు పథకం నాలుగో విడత ఈ నెల 30వ తేదీన సీఎం చేతుల మీదుగా వినుకొండలో ప్రారంభంకానున్న నేపథ్యంలో ఇక్కడికి సీఎం జగన్ రానున్నారు. ఈ నేపథ్యంలో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని వెలటూరు రోడ్డులోని ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు ప్రైవేటు స్థలంలో ఏర్పాటు చేస్తున్న సీఎం సభా ప్రాంగణాన్ని, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో హెలిప్యాడ్ ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లకు సంబంధించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. సభ, హెలిప్యాడ్ ప్రదేశాల్లో చుట్టుపక్కల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ముందస్తుగా పోలీసు సిబ్బందితో పహారా నియమించాలని ఆదేశించారు. సిఎం సభా స్థలికి వివిఐపిలు వెళ్లే మార్గాన్ని స్వయంగా ఎస్పి పరిశీలించారు. ఎటువంటి అవాంతరాలు లేకుండా ఉండేందుకు రోడ్డుకు ఇరువైపులా కట్టుదిట్ట మైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, పట్టణంలో ఎక్కడా ఎటువంటి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు తగినంత మంది సిబ్బందిని నియమించాలని, అవసరమైన చోట ట్రాఫిక్ డైవర్షన్లు, స్టాప్ బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హెలిప్యాడ్, సభాప్రాంగణం, వివిఐపి ప్రయాణించే మార్గాల్లో నిఘా వర్గాలతో నిరంతర పహారా నిర్వహించాలని సూచించారు. కలెక్టర్ శివశంకర్ లోతేటి, సిఎం పర్యటన పరిశీలన కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలసిల రఘురాం, ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు, జెసి శ్యాంప్రసాద్ తదితర అధికారులు, వివిఐపిలు స్టేజి నిర్మాణాన్ని, పటిష్టతను పరిశీలించారు. సభకు విచ్చేసిన ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా భారీ గేట్లను, క్యూ లైన్ లో ఏర్పాట్లను పరిశీలించి పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను వారు ఆదేశించారు. నరసరావుపేట డిఎస్పీ విజయభాస్కర్‌రావు, పల్నాడు జిల్లా ఇంటెలిజెన్స్ డిఎస్పీ కమలాకర్,ఎస్బి సిఐ ప్రభాకర్ ,వినుకొండ టౌన్, రూరల్ సిఐలు అశోక్ కుమార్,రమేష్ బాబు,ఎస్సైలు,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షా సమావేశం

ఈ నెల 30న వినుకొండలో సిఎం జగన్ పర్యటనపై కలెక్టర్ శివశంకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

స్థానిక వినుకొండ మున్సిపల్ కార్యా లయంలో శనివారం ఆయా శాఖల అధికారులతో నిర్వహించిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరితగతిన అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఆయా మండలాల నుంచి వచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా తగిన ప్రయాణ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. సి.ఎం. పర్యటనకు సంబంధించి సభావేదిక, హెలిపాడ్ ప్రాంతాలను పరిశీలించిన అనంతరం సమీక్షా సమావేశం నిర్వహించారు.

జిఒ1 ను రద్దు చేయాలి: యుటిఎఫ్

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ నంబర్ 1ను రద్దు చేయాలని యుటిఎఫ్ డిమాండ్ చేసింది. స్థానిక తల్లం బ్రహ్మయ్య స్మారక భవనంలో జరిగిన బహిరంగ అధ్య యన వేదికలో పల్నాడు జిల్లా నాయకులు శేఖర్ మాట్లాడుతూ జిఒ1 ను వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు, లాయర్లు, పౌర హక్కు సంఘ నాయకులు, ఉద్యమాలు నిర్వ హిస్తున్నారని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కావాలన్నా కార్మిక వేతనాలు పెంచుకోవా లన్నా, అనేక ప్రజా సమస్యలు పరిష్కారం కావాలన్నా పోరాటాలు తప్ప మరో మార్గం లేదని అన్నారు. ఈ జిఒ రద్దు అయ్యే వరకు ప్రజాసంఘాలు, ఉద్యోగ కార్మికులు వివిధ రాజకీయ పార్టీలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి సూరిబాబు వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు నండూరి వెంకటేశ్వర రాజు కెవిపిఎస్ మండల కార్యదర్శి రాజకుమార్, సిఐటియు అధ్యక్షులు షేక్ రఫీ, సంఘం నాయకులు మోదీనువల్లి తదితరులు పాల్గొన్నారు.

యువగళం'కు సంఘీభావం

ప్రజాశక్తి-వినుకొండ

తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్రకు పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జి.వి. ఆంజనేయులు, పెదకూర పాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ సంఘీభావం తెలిపారు. లోకే ష్‌తో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. 'యువగళం'తో ప్రజావ్యతిరేక పాలన పోవడం ఖాయమని జివి ఆంజ నేయులు అభిప్రాయపడ్డారు.

'గంగమ్మ కుటుంబానికి చెక్కు ఇవ్వాలి'

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ప్రమాదంలో కొడుకును కోల్పోయిన బాధిత గంగమ్మ కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన ఐదు లక్షల రూపాయల చెక్కును వెంటనే ఇవ్వాలంటూ మంత్రి అంబటి రాంబాబును జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఐదు లక్షల రూపాయల చెక్కు ఏమైంది? వారికి ఎందుకు ఇంకా అందజేయలేదు?అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఐదు లక్షల రూపాయల చెక్కు వచ్చిన మాట, ఇందులో రెండు లక్షల యాభై వేలు వాటా అడిగిన మాట వాస్తవం కాదా అని అన్నారు. ఆ కుటుంబానికి చెక్కు వచ్చేంత వరకూ పార్టీ తరపున సత్తెనపల్లి నడిబొడ్డున ఆమరణ నిరాహార దీక్షకు కూర్చుంటామని హెచ్చరించారు. బాధితురాలు గంగమ్మ మాట్లాడుతూ 'అయ్యా అంబటి రాంబాబు గారు మీ మీద మాకు ఎటువంటి వ్యక్తిగత తగాదాలు లేవు. మా కొడుకుకు వచ్చిన ఐదు లక్షల రూపాయలు చెక్కులో రెండున్నర లక్షల డబ్బులు మీరు అడిగారని నేను బాధపడుతూ జనసేన పార్టీని ఆశ్రయించాను. అంతేతప్ప నాకు వాళ్ళ ఎటువంటి డబ్బులు ఇవ్వలేదు.. నాతో ఈ మాటలు వారు మాట్లాడించట్లేదు. దయచేసి, నా కుటుంబానికి న్యాయం చేయండి...' అని వాపోయింది.

'జలజీవన్' తో ప్రతి గ్రామంలో సురక్షితనీరు

ప్రజాశక్తి-రొంపిచర్ల

మండలంలో అలవాలలో శనివారం జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో నీరు, పారిశుధ్యం పై డ్వాక్రా మహిళలకు అవగాహన కలిగించారు. జలజీవన్ మిషన్ మండల కో-ఆర్డినేటర్ బాబూరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జలజీవన్ మిషన్ ద్వారా ప్రజలకు సురక్షితమైన నీటిని కుళాయిల ద్వారా అందిం చేందుకు కృషి చేస్తోందని అన్నారు. ఈ పథకం ద్వారా 2024 నాటికి ప్రతి గ్రామంలో ప్రతి మనిషికి రోజుకు 55 లీటర్ల సురక్షితమైన నీటిని అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పని చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో విఎఓలు, డ్వాక్రా మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్ని కుట్రలు చేసినా వెనక్కి తగ్గం: ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-కారెంపూడి

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని చింతపల్లిలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గడచిన 42 నెలల కాలంలో గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ప్రతిపక్ష నేతలు మాత్రం ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, ఎన్ని కుట్రలు చేసినా వెనుకకు తగ్గేదే లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి మేకల శారద శ్రీనివాసరెడ్డి, జెడ్పిటిసి షేక్ షఫీ, మండల కన్వీనర్ కె. సుబ్రహ్మ ణ్యం సిహెచ్ చంద్రశేఖర్‌రెడ్డి, కె.చంద్రశేఖర్, పి.రామిరెడ్డి, సర్పంచ్ యు. రామాం జమ్మ తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ డిపోలో ..

రోడ్డు నియమాలు పాటించాలి

ప్రజాశక్తి-వినుకొండ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వినుకొండ డిపోలో రోడ్డు భద్రత వారోత్సవాలు ప్రారంభ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం మెకానికల్ ఇంజనీర్ ఎం. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగాయి. ముఖ్యఅతిథులుగా ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ ఎన్. బుచ్చిబాబు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రభాకర్ రావు, డిపో మేనేజర్ బి. కోటేశ్వర నాయక్ హాజరయ్యారు. బుచ్చిబాబు మాట్లా డుతూ డ్రైవర్లు, పాదాచారులు, వాహనదారులు, కనీస రోడ్డు నియమాలు పాటించాలని సూచించారు. ప్రిన్సిపల్ ప్రభాకర్‌రావు మాట్లాడుతూ శిక్షణా నైపుణ్యం కలిగిన డ్రైవర్లు ఆర్టీసీలో ఉన్నారని, మరింత భద్రత, హెచ్చరికలు పాటిస్తే క్షేమంగా విధులు నిర్వహించవచ్చని తెలి పారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ డ్రైవర్లు సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని, డ్రంకెన్ డ్రైవ్‌ను నివారించాలని, అతివేగం వద్దని సూచించారు వివిధ అసోసియేషన్ల నాయకులు, ట్రాఫిక్, గ్యారేజీ సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనదారులు క్షేమంగా ఇంటికి చేరాలి

ప్రజాశక్తి-మాచర్ల

మనపై కుటుంబం ఆధారపడి ఉందన్న విషయాన్ని వాహన దారులు గుర్తుంచుకోవాలని రూరల్ సిఐ షమీముల్లా అన్నారు. రూరల్ సర్కిల్ కార్యా లయంలో ఏర్పాటు చేసిన రహదారుల భద్రతావారోత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నుండి బయలుదేరిన వాహన దారులు, తిరిగి క్షేమంగా ఇంటికి చేరేలా తమ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలని సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, అతివేగం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవిం చి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందన్నారు. హెడ్ కానిస్టేబుల్ తాలుకరావు సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

వాహనాల డ్రైవర్లకు అవగాహన

ప్రజాశక్తి-ఈపూరు

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా వాహనాల డ్రైవర్లకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఎస్ఐ విప్పర్ల వెంకట్రావు శనివారం తెలిపారు జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మండలంలోని బోడెశంభుని వారిపాలెం సమీపంలో జాతీయ రహదారి వద్ద వాహన డ్రైవర్లతో ప్రమా ణం చేయించారు. ఎస్ఐ మాట్లాడుతూ అతివేగం ప్రమాదకరమని, మద్యం తాగి వాహనాలను నడపొద్దని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

చిరుధాన్యాల సాగు సులభతరం

అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరం-2023పై విద్యార్థులకు అవగాహన

ప్రజావక్తి-తెనాలి : రక్తహీనత, మధుమేహం వంటి వ్యాధుల నియంత్రణలో చిరుధాన్యాల పాత్ర కీలకమని జిల్లా వ్యవసాయాధికారి ఎన్.వెంకటేశ్వర్లు చెప్పారు. స్థానిక గంగానమ్మపేటలో శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో నాలుగు పాఠశాలల విద్యార్థులకు అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023పై శనివారం అవగాహన కల్పించారు. మండల వ్యవసాయాధికారి జి.ప్రేమ్‌సాగర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాతావరణ సానుకూలతతో మన దేశంలో అన్ని రకాల పంటలు పండుతాయని, దాదాపు 70 శాతం ప్రజలకు వ్యవసాయం జీవనాధారంగా ఉందన్నారు. వీటి సాగుపై దృష్టిసారించే విధంగా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఏడిఏ వెంకట్రావ్ మాట్లాడుతూ చిరుధాన్యాల ప్రాముఖ్యతను విద్యార్థులు గుర్తించాలన్నారు. చిరుధాన్యాల సాగుకు అనుకూలమైన పరిస్థితులను వివరించారు. డిడిఏ రామాంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం 2023 సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందని, దాని ప్రాధాన్యతను వివరించేందకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో దుగ్గిరాల వ్యవసాయాధికారి పి.శిరీష, వ్యవసాయ శాఖ సిబ్బంది, పాఠశాలల ప్రిన్సిపాల్స్ రాధ, లక్ష్మీపతి, పద్మవాణి, మాధురి, డీన్ మల్లిఖార్జునరావు, ఇన్‌చార్జి బి.రామారావు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. **పొన్నూరు రూరల్ :** చిరుధాన్యాల సాగు సులభతరమని, పెట్టుబడి తక్కువని, పర్యావరణ కాలుష్యరహితమని గుంటూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త గంగాభవాని తెలిపారు. శనివారం మండలంలోని వెల్లలూరులో నిర్వహించిన ఆవగాహన కార్యక్రమంలో గంగాభవాని మాట్లాడుతూ రైతులు చిరుధాన్యాలు సాగు చేయాలని తెలిపారు. స్థానిక ఏడిఏ సిహెచ్ తిరుమలాదేవి మాట్లాడుతూ 2023 సంవత్సరాన్ని కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సంగా నిర్ణయించి మాసం వారీగా అనేక కార్యక్రమాలు రూపొందించి ఆచరించేలా చేస్తుందని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం గుంటూరు నుండి శాస్త్రవేత్తలు దీప, మండల వ్యవసాయ సలహా మండలి చైర్ పర్సన్ లంకపోతు పిచ్చి రెడ్డి, స్థానిక మండల వ్యవసాయ అధికారి డేగల వెంకటరామయ్య, వెల్లలూరు, బ్రాహ్మణ కోడూరు ,గ్రామ వ్యవసాయ సహాయకులు వై. అశ్విని, సిహెచ్.చరిత, పాల్గొన్నారు. **కారెంపూడి:** ఆరుతడి పంటలపై రైతన్నలు ప్రత్యేక దృష్టి సారించి అధిక దిగుబడులు పొందాలని జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి చైర్మన్ కుర్రిసాయి మార్కండే రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చిన్నకోదమాగుండ్ల గ్రామంలో రైతులు వేసిన ఆరుతడి పంటలను పరిశీలించారు. చిరుధాన్యాలు ప్రాముఖ్యతపై గ్రామంలో రైతులతో ప్రదర్శన నిర్వహించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి మాట్లాడుతూ చిరుధాన్యాల పంటల వలన రైతులకు భద్రత భరోసా కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏడిఏ బి. శ్రీకష్ణదేవరాయలు, కమ్యూనిటీ ఏవో ఉషారాణి, ఏవో బి.యాలమందారెడ్డి, సర్పంచ్ శ్రీనివాసరెడ్డి వైసిపి నాయకులు అల్లు వెంకటేశ్వరరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

మాట్లాడుత్ను జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న శాస్త్రవేత్త గంగాభవాని

పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

ప్రజాశక్తి-తెనాలి: ప్రభుత్వ వైద్యశాల్లో పేదలకు మరింత మెరుగైన వైద్యాన్ని అందించాలని జనసేన పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలను శనివారం ఆయన పరిశీలించారు. తొలుత ఓపి విభాగాన్ని, పలు వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సిటి స్కాన్ పనిచేయటం లేదని, అత్యవసర కేసులు చాలా వరకూ గుంటూరు తరలి స్తున్నారని రోగులు ఆయన దృష్టికి తెచ్చారు. గతంలో దాదాపు పది మండలాలకు చెందిన రోగులు వైద్య సేవల నిమిత్తం వచ్చేవారని తెలిపారు. స్కాన్ పనిచేయటంలేదని దానిని తక్షణమే బాగు చేయించాలన్నారు. అలాగే బ్లడ్ బ్యాంకులో రక్తనిల్వలు పెంచాలని, అవసరమైతే రక్తదాన శిభిరం నిర్వహిస్తామన్నారు.

అంగన్వాడి సహాయకురాలి పోస్ట్ కు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి తెనాలి రూరల్: ఐసిడిఎస్ ప్రాజెక్ట్ తెనాలి పరిధిలో ఖాళీగా ఉన్న అంగనవాడి కేంద్ర సహాయకురాలి పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిడిపిఓ డి. గీతాంజలి శనివారం తెలిపారు. పట్టణంలోని 22వ వార్డులో గల అంగన్వాడి సహాయకురాల పోస్టును బీసీ(ఈ) కేటగిరికి రిజర్వ్ చేయబడిందన్నారు. అభ్యర్థులు కనీస విద్యార్హత ఏడో తరగతి పాసై ఉండాలని, జూలై 1-2022 నాటికి 21 -35 సంవత్సరాల మధ్య వయస్కులై ఉండాలన్నారు. విద్యార్హత, కుల ధ్రువీకరణ తదితర పత్రాలతో అభ్యర్థి ఫిబ్రవరి 4వ తేదీ సాయంత్రం ఐదు గంటల్లోగా విస్సార్ కళాశాల సమీపంలోని మహిళా శిశు అభివృద్ధి పథకం కార్యాలయంలో దరఖాస్తులు స్వయంగా సమర్పించాలన్నారు.

ముగిసిన కోకో, కబడ్డీ పోటీలు

మంగళగిరి రూరల్

నగరం పరిధి యర్రబాలెం డాన్ బోస్కో సూల్క్ ఆవరణలో ఎంటీఎంసీ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ హైస్కూల్ విద్యార్థులకు గత రెండు రోజులుగా జరిగిన కబడ్డీ, ఖోఖో పోటీలు శనివారంతో ముగిసాయి. డాన్ బోస్కో వర్థంతి పురస్కరించుకుని నిర్వహించిన ఈ పోటీల్లో 14 పాఠశాలల నుండి 34 టీమ్‌లు పోటీలో పాల్గొన్నాయి. కబడ్డీ విభాగంలో చిర్రావూరు జెడ్పి హైస్కూల్ జట్టు విజేతగా నిలిచింది. పెనుమాక జెడ్పి హైస్కూల్ జట్టు రన్నర్‌గా నిలిచింది. కబడ్డీ బాలికల విభాగంలో విజేతగా నవులూరు జెడ్పి హైస్కూల్, రన్నర్‌గా డాన్ బోస్కో హైస్కూల్ (తెలుగు మీడియం) నిలిచింది. ఖోఖో బాలికల, బాలుర విభాగంలో నిడమర్రు జెడ్పి హైస్కూల్ జట్టు విజేతగానూ, రన్నర్‌గా నవులూరు చిర్రావూరు జెడ్పి హైస్కూల్ జట్టులు నిలిచాయి.

ఘనంగా ఎన్‌టిఆర్ శతాబ్ది రంగస్థల పురస్కారాలు

ప్రజాశక్తి-తెనాలి

ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్‌టిఆర్ శతాబ్ది ఉత్సవాల్లో ఎన్‌టిఆర్ పేరిట పురస్కారాలు దక్కించుకోవటం ఎంతో సంతృప్తినిచ్చిందని పౌరాణిక నటి బండారు సుశీలాదేవి, సాహితీవేత్త అప్పాజోస్యుల సత్యనారాయణ అన్నారు. స్థానిక కొత్తపేటలోని ఎన్‌జిఓ కల్యాణ మండపంలో శనివారం మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో వారు మాట్లాడారు. ప్రతి నెల చివరి శనివారం కళాకారులకు అందించే ఎన్‌టిఆర్ శతాబ్ది రంగస్థల పురస్కారాన్ని అజోవిభో కందాళం సాహితీ సంస్థ నిర్వాహకులు అప్పాజోస్యుల సత్యనారాయణ, ప్రముఖ రంగస్థల పౌరాణిక నటి బండారు సుశీలకు అంగలకుదురు మాజీ సర్పంచ్ ఉరిటి భవాని చేతులమీదుగా అదించారు. ఆలపాటి అధ్యక్షతన జరిగిన సభలో పురస్కార గ్రహీత సత్యనారాయణ మాట్లాడుతూ నటుడిగా, రాజకీయ వేత్తగా మహొాన్నతమైన వ్యక్తిత్వం కలిగిన ఎన్‌టిఆర్ పేరిట పురస్కారం దక్కించుకోవటం సంతోషంగా ఉందన్నారు. సుశీల మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పౌరాణిక నటిగా ఎన్నో వేదికలపై ప్రేక్షకుల ఆదరణ దక్కించుకున్న తనకు ఎన్‌టిఆర్ పురస్కారం జీవితంలో మరపురాని అనుభూతిగా చెప్పారు. వేదికపైనే పద్యం ఆలపించారు. ఆలపాటి మాట్లాడుతూ ఎన్‌టిఆర్ శతాబ్ది ఉత్సవాల నిర్వహణలో భాగస్వాములౌతున్న ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సభలో సినీ మాటల రచయిత బి. సాయిమాధవ్, ప్రవాస భారతీయులు డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి, రంగస్థల దర్శకులు డాక్టర్ డివిఎస్ మూర్తి ప్రసంగించారు. డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, మాజీ ఎంపిటిసి ఎ.శివపార్వతి పాల్గొన్నారు.

సత్కారం అందుకుంటున్న అప్పాజోస్యుల సత్యనారాయణ,పౌరాణిక నటి సుశీలాదేవి

మొక్కల ద్వారా విద్యుత్ ఉత్పత్తిపై పరిశోధన

కెఎల్‌యులో ముగిసిన అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్: మొక్కల ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం వలన బొగ్గు గనుల తవ్వకాలకు శాశ్వత పరిష్కారం లబిస్తుందని కెఎల్ విద్యాలయం రసాయనిక శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ఎ.వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం నాడు కెఎల్ యులో జరిగిన అంతర్జాతీయ కెమిస్ట్రీ ముగింపు సభలో ఆయన మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా సదస్సులో పాల్గొన్న రసాయనిక పరిశోధకులు పలు పేపర్లను ప్రదర్శించారు. వాటిలో ఉత్తమ పేపర్లను ఎంపిక చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కొన్ని రకాల మొక్కలను పెంచి వాటితో విద్యుత్ ను ఉత్పత్తి చేయవచ్చునని తెలిపారు. హైడ్రోజన్ గ్రీన్ హౌస్ వాయువులతో విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం వలన కాలుష్య నివారించవచ్చునన్నారు. సదస్సు కన్వీనర్ డాక్టర్ అల్కా కాంబ్లే మాట్లాడుతూ సహజ వాయువులతో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నామని అన్నారు. అయితే రానున్న కాలంలో సహజ వనరులతో విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి కృషి జరుగుతుందన్నారు. ఇథనాల్, మిథనాల్‌తో పాటు ఆల్కహాల్‌తో విద్యుత్ ఉత్పత్తి ఇప్పటికే జరుగుతుందన్నారు. హైడ్రోజన్ సెల్స్ తయారి ద్వారా విద్యుత్ ఉత్పత్తికి ఎదురయ్యే సవాళ్లను అధిగమించడానికి కృషి చేస్తున్నట్లు పలువురు రసాయనిక పరిశోధకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రో చాన్సులర్ డాక్టర్ కెఎస్.జగన్నాథరావు, ప్రొ.విసి.డాక్టర్ ఎన్. వెంకట్రామ్, రిజిస్ట్రార్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్రమణ్యం, సలహాదారు, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ కెఆర్.ఎస్.ప్రసాద్, డాక్టర్ జె.వి. షణ్ముఖ కుమార్, డాక్టర్ ఎ.వాణి, ఇతర అధ్యాపకులతో పాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ ఎ. వెంకటేశ్వరరావు

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి- మంగళగిరి

పాత మంగళగిరి శ్రీ కృష్ణ చైతన్య వృద్ధాశ్రమంలో శివాలయం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యుడు తాడిబోయిన సురేష్ యాదవ్ మాతృమూర్తి తాడిబోయిన సావిత్రి వర్ధంతిని పురస్కరించుకొని శనివారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం తిరుపతయ్య మాట్లాడుతూ పిల్లలను పెంచి పెద్ద చేసి వారి అభివృద్ధి కోసం హార్నిశలు శ్రమించి ఓ బాట వేసిన పెద్దలను వారు గతించినప్పుడు వారిని స్మరించుకుంటూ సేవా కార్యక్రమాలు చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దొడ్డక కృష్ణ, బాపనపల్లి సుబ్బారావు సిద్ధాంతి, ఒంటిపులి శ్రీనివాసరావు, నల్లగొర్ల బాజీ యాదవ్, తాడిబోయిన రమేష్, శ్రీనివాస్, బాజీయాదవ్, అప్పారావుయాదవ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యప్రభ వాహనంపై గ్రామోత్సవం

ప్రజాశక్తి -మంగళగిరి

రథసప్తమి సందర్భంగా శనివారం మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో స్వామివారు సప్త వాహనాలపై గ్రామోత్సవం జరుగుతుంది. దీనిలో భాగంగా మొదటి వాహనం సూర్యప్రభ వాహనంపై స్వామి వారు పూజలు అందుకున్నారు. ఈ వాహనానికి కైంకర్యపరులుగా గంజి రవీంద్రనాథ్ ,ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, రాధ దంపతులు పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శనం చేసుకున్నారు.

ఎమ్మెల్యే ఆలస్యంపై అసహనం

ప్రజాశక్తి - తుళ్లూరు

నెక్కల్లులో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనాన్ని ప్రారంభించేందుకు రావాల్సిన ఎమ్మెల్యే శ్రీదేవి ఆలస్యంగా రావడంతో ప్రజలతో పాటు వైసిపి నాయకుల సైతం అసహనం వ్యక్తం చేశారు. ఉదయం 10 గంటలకు నూతన భవనాన్ని ప్రారంభించాల్సి ఉండగా ఎమెల్యే శ్రీదేవి 12 గంటలకు వచ్చారు. అప్పటివరకు ఎపిఎం చిన వీరయ్య వచ్చిన వారిని వెళ్లిపోకుండా తన సుదీర్ఘ ఉపన్యాసంతో కొంత వరకు నిలువరించే ప్రయత్నం చేశారు. ఇదిగో ఎమ్మెల్యే వస్తున్నారని..ఆమె వచ్చే సమయంలో వెళ్లిపోవడం మర్యాద కాదంటూ 'సముదాయించారు. సహనం కోల్పోయిన కొంత మంది స్థానికులతో పాటు వైసిపి నాయకులు గంటలు గడిచినా ఎమ్మెల్యే రాకపోవడంతో విసుగుతో ఇంటి దారిపట్టారు.

నెక్కల్లులో సొసైటీ భవనం ప్రారంభం

మండలంలోని నెక్కల్లులో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే వుండవల్లి శ్రీదేవి శనివారం ప్రారంభించారు .ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయాభివృద్ధికి, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మాదల మహేంద్ర,ఎన్ రఘునాథరావు, కొండవీటి రాజేష్, సాంబిరెడ్డి, డి. పోతురాజు పాల్గొన్నారు.

నడికుడి జంక్షన్‌లో అన్ని రైళ్లు ఆపాలి

రైల్వే ప్రయాణికుల సంఘం డిమాండ్

ప్రజాశక్తి - మాచర్ల

పల్నాడు ప్రాంతంలోని 200 గ్రామాల నుండి దూర ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులకు నడికుడి రైల్వే జంక్షన్ ప్రధాన ఆధారం. కరోనా సమయంలో నడికూడి జంక్షన్ మీదుగా వెళ్ళే పలు రైళ్ళకు హాల్ట్‌లను ప్రభుత్వం ఎత్తివేసింది. కోవిడ్ సడలింపుల అనంతరం తిరిగి సదరు రైళ్ళు అగేలా చర్యలు తీసుకోవాలని పల్నాడు రైల్వే ప్రయాణికుల సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. మాచర్ల, గురజాల, దాచేపల్లి, పిడుగురాళ్ళ ప్రాంతాలు పారిశ్రామిక ప్రాంతాలుగా ఎదుగుతున్నాయన్నారు. ఇక్కడ నుండి దూర ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణికుల సంఖ్య అధికంగా ఉంటుందని, గతంలో మాదిరిగా రాత్రి పది గంటల తరువాత నడికూడి జంక్షన్ మీదుగా వెళ్ళే అన్ని రైళ్లకు తిరిగి హాల్ట్ కల్పిస్తే వ్యాపారులు, కార్మికులు, విద్యార్థులు, ఉద్యోగులు వివిధ సుదూర ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు అనువుగా ఉంటుందని రైల్వే ప్రయాణికుల సంఘం నాయకులు రైల్వే ఉన్నాతాధికారులను కోరుతున్నారు.

సదస్సుకు హాజరైన న్యూరాలజి వైద్యులు

ముగిసిన న్యూరోక్లినిక్స్ సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ న్యూరోసైంటిస్ట్స్ అసోసియేషన్, న్యూరోసైంటిస్ట్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రెండ్రోజులపాటు మెడికల్ కాలేజి ఆడిటోరియం, జిజిహెచ్ ఆడమ్స్ హాల్లో న్యూరో క్లినిక్స్-2023 సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఈ సదస్సులో ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ సాంబశివారెడ్డి, గుంటూరు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ సి.పద్మావతి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి హాజరై ప్రారంభించారు. ఈ సదస్సులో దేశంలోని ప్రముఖ న్యూరో ఇనిస్టిట్యూట్‌ల నుండి నిష్టాతులైన న్యూరాలజిస్టులు, న్యూరో సర్జన్‌లు డాక్టర్ లక్ష్మీనరసింహన్, డాక్టర్ వెంగమ్మ, డాక్టర్ వివి రమేష్ చంద్ర, డాక్టర్ ఖదీల్కర్ తదితరులు హాజర్యారు. ఈ సదస్సులో న్యూరాలజీ, న్యూరో సర్జరీ సంబంధిత వ్యాధులు, పక్షవాత చికిత్సలు, మెదడువాపు జబ్బులు, న్యూరో రేడియోలజీ, మూర్ఛ వ్యాధిలో ఆధునిక చికిత్సలు తదితర అంశాలపై చర్చించినట్లు సదస్సు కన్వీనర్ డాక్టర్ విజయ, కో కన్వీనర్లు డాక్టర్ ఎన్.వి.సుందరాచారి, డాక్టర్ కెవివి సత్యనారాయణ తెలిపారు. సదస్సులో ఎపిఎన్ఎస్ఎ అధ్యక్షులు డాక్టర్ బిఎస్‌వి రాజు, సెక్రెటరీ డాక్టర్ బాబ్జి శ్యాంకుమార్, ఎన్ఎస్ఎ గుంటూరు ప్రెసిడెంట్ డాక్టర్ రామతారకనాథ్, డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ అరుణ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పెనుగొండ లక్ష్మీనారాయణ

నవీన స్కూల్ విద్యా సేవలు ప్రశంసనీయం

అరసం జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-గుంటూరు

వెనుకబడిన ప్రాంతంలో పేద విద్యార్థులకు మంచి విద్య అందించాలనే లక్ష్యంతో 43 ఏళ్ల క్రితం పాఠశాలను స్థాపించి, వేలాది మందికి విద్యనందించటంతోపాటు, వారిని నగరం గర్వించే పౌరులుగా తీర్చిదిద్దిన నవీన పాఠశాల వ్యవస్థాపకులు ఏరువ చిన్నపరెడ్డి కరస్పాండెంట్ చిన్నమ్మ విద్యా సేవలు అభినందనీయమని అభ్యుదయ రచయితల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం స్థానిక అమరావతి రోడ్డు, నగరాలులోని, నవీన విద్యా సంస్థ 43వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పాఠశాలలు కేవలం విద్యాబోధనకే పరిమితం కాకుండా సమగ్ర మానసిక వికాసానికి తోడ్పడే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాఠ్య పుస్తకాలతోపాటు, ఇతర మంచి పుస్తకాలు కూడా చదివే విధంగా ప్రోత్సహించాలన్నారు. నైతిక విలువలు నేర్పించాలని, స్నేహభావాన్ని పెంపొందించాలని సూచించారు. ఏరువ చిన్నపరెడ్డి మాట్లాడుతూ పేద మధ్యతరగతి వర్గాల తల్లిదండ్రులను, విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. లేబరేటరీ, లైబ్రరీ, విశాలమైన ఇండోర్, ఔట్‌డోర్ క్రీడా ప్రాంగణాలు ఉన్న ఏకైక పాఠశాల నవీన అని చెప్పారు. ఈ సందర్భంగా గతేడాది 500పైగా మార్కులు సాధించిన 70 విద్యార్థులకు వెండి పతకాలు, ప్రశంసా పత్రాలు అందచేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ టి.కష్ణారెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ ఏరువ చిన్నమ్మ, హెచ్.ఎం.వై.నవీన్‌రెడ్డి, డైరెక్టర్లు వై.ఆనందరెడ్డి, మాధవి, సునీత తదితరులు పాల్గొన్నారు.

జీవో నెం1 అప్రజాస్వామికం

పల్నాడు జిల్లా నరసరావుపేట సదస్సులో ఎపి బార్ కౌన్సిల్ సభ్యులు, ఐలు రాష్ట్ర అధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాద్

సుంకర రాజేంద్ర ప్రసాద్‌ను సన్మానిస్తున్న ముస్లిం మైనారిటీ, ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి - నరసరావుపేట

ప్రజల నుండి తీవ్రస్థాయిలో ప్రతిఘటన వస్తే ఎంతటి ప్రభుత్వాలైనా ఒళ్లు దగ్గర పెట్టుకుని పని చేస్తాయని ప్రజలు కూడా ఢిల్లీ రైతాంగ ఉద్యమస్ఫూర్తితో ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని ఆ దిశగా విజ్ఞాన కేంద్రాలు ప్రజలలో చైతన్యం నింపాలని ఐలు రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్ర ప్రాంగణంలో విజ్ఞాన కేంద్రం కన్వీనర్ షేక్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో శనివారం జీవో నెం1 పై నిర్వహించిన సదస్సులో ముఖ్యఅతిథిగా సుంకర రాజేంద్రప్రసాద్ హాజరయ్యారు. ఈ సెమినార్‌కు నరసరావుపేట బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది బి సలీం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారు ఉప్పు పై పన్ను వేస్తే ఉప్పు సత్యాగ్రహం పేరుతో మహాత్మా గాంధీ 385 కిలోమీటర్లు పాదయాత్ర చేసి గ్రామాలలో వీధులలో సభలు సమావేశాలు ఏర్పాటుచేసి ప్రజల్లో చైతన్యం నింపి పోరాటాలకు వారసత్వంగా భారత దేశ ప్రజలు నిలుస్తారని చాటి చెప్పారన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు ప్రజలు నిరసన తెలియజేసేందుకు వీధులే వేదికగా ఉన్నాయన్నారు. ప్రభుత్వాన్ని విమర్శిస్తే నిమిషాల్లో కేసు నమోదు చేసి జైల్లో వేసే మన రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పనితీరు మెరుగ్గా ఉందని కేంద్రం ప్రైవేట్ వ్యక్తులతో సర్వే చేయించి ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పోలీస్ వ్యవస్థ అధికార పార్టీకి పూర్తి మద్దతుగా పనిచేస్తుందని భావ ప్రకటన స్వేచ్ఛను గొంతు నొక్కుతున్న వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. పోలీసు వ్యవస్థ నిరంకుశంగా వ్యవహరిస్తే చూస్తూ ఉండాల్సిన పనిలేదని హ్యూమన్ రైట్స్ కమిషనర్ కు ఫిర్యాదు చేయాలని దాని ద్వారా కోర్టులో కొంచెం ఆలస్యమైన న్యాయం జరుగుతుందన్నారు. మోడీ అడుగుజాడల్లోనే ముఖ్యమంత్రి జగన్ ఉ.పా చట్టాన్ని అమలు చేసి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. జీవో నె.1 పై ప్రజల్లో కూడా అనేక అనుమానాలు వస్తున్నాయన్నారు. చీకటి జీఓ లపై పోరాటం చేయకపోతే ఇంటి నుండి కూడా బయటకు రాలేని పరిస్థితి నెలకొంటుందన్నారు. పదవుల కోసం అవసరాల కోసం స్వలాభం కోసం కాకుండా చైతన్యవంతమైన సమాజం కోసం పోరాటం చేయాలని సూచించారు. పల్నాడు ప్రాంత ప్రజలను శాస్త్రీయ విధానం వైపు ప్రశ్నించేలా ప్రజలను చైతన్యవంతులని చేయాలని విజ్ఞాన కేంద్రం కమిటీ సిబ్బందికి సూచించారు. సమావేశం అనంతరం సంఘాల నాయకులు అడిగిన ప్రశ్నలకు సమస్యలకు సరైన రీతిలో నివత్తి చేశారు. అనంతరం ముస్లిం మైనారిటీ నాయకులు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాజేంద్రప్రసాద్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్, కౌలు రైతు సంఘం రాష్ట్ర మరియు పల్నాడు జిల్లా అధ్యక్షులు వై. రాధాకష్ణ, కామినేని రామారావు, మహిళా కమిటీ జిల్లా కన్వీనర్ డి శివ కుమారి, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు, సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, నాయకులు సిలార్ మసూద్, ఇ మస్తాన్‌రెడ్డి, ఫాతిమా, ఎం ఆంజనేయులు, లక్ష్మేశ్వరరెడ్డి ప్రముఖ న్యాయవాది కోయ శ్యామ్ బాలాజీ, సమైక్యాంధ్ర ముస్లిం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జిలాని మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

పేరేచర్ల కైలాసగిరి కొండపైకి ఘాట్ రోడ్డు

ప్రారంభించిన జడ్‌పి చైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

ప్రజాశక్తి- మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల కైలాసగిరి కొండపైకి నూతనంగా నిర్మించిన ఘాట్ రోడ్డును శనివారం ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, జడ్‌పి ఛైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా, ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి, నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ ప్రారంభించారు. ప్రారంభించారు. గతంలో కొండపైకి యాత్రికులు వెళ్లాలంటే పలు రకాలు ఇబ్బందులకు గురయ్యేవారు. పురాతనమైన కైలాసగిరి కొండపైకి ఘాట్ రోడ్డు ఏర్పాటు చేయడంతో కైలాసగిరి కొండపైన శైవక్షేత్రానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులకు మార్గం సుగమం అయ్యిందని నాయకులు తెలిపారు. బాపట్ల, పల్నాడు, గుంటూరు జిల్లాల నుండి పలు ప్రాంతాల నుండి ఇప్పటికే కైలాసగిరి కొండకు రాకపోకలు చేస్తున్నారు. ఫిబ్రవరి 18న మహాశివరాత్రికి కొండపైన ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ నిర్వహణ కమిటీ ఛైర్మన్ కందుల సిద్దయ్య తెలిపారు. ప్రధానంగా ఇక్కడ నిత్య అన్నదాన పథకాన్ని దాతల సాయంతో ప్రారంభించామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మేడికొండూరు ఎంపీపీ మన్నవ స్వప్న రాజేష్, పేరేచర్ల గ్రామ సర్పంచ్ దేవరకొండ రాజ్ కుమార్, ఆలయ అభివద్ధి కమిటీ సభ్యులు కారుమూరు వెంకటేశ్వరరావు, సాంబశివరావు, శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, వీరాంజనేయులు, ఏ ఉషన్ కుమార్, ఈ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘాట్ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ డొక్కా, చైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా తదితరులు

పేదలకు అండగా న్యాయసేవాధికార సంస్థ

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్థసారథి

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

ప్రజలకు ఉచిత న్యాయ సేవలతో పాటు, అర్హత ఉన్న వారికి సంక్షేమ పథకాలను ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో అందించే లక్ష్యంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పనిచేస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ వైవీఎస్‌బీజీ పార్థ సారధి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని, ఎస్ఆర్ శంకరన్ హాల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యూ మాడ్యూల్ లీగల్ సర్వీస్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానన్యాయమూర్తితోపాటు, జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, నాల్గవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి రామ్‌గోపాల్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జి కె.రత్నకుమార్, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్థసారధి మాట్లాడుతూ జిల్లాలోని రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల సహకారంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేసేలా కృషి చేస్తుందన్నారు. జెసి రాజకుమారి నిత్యవసర సరుకుల చట్టం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బార్ కౌన్సిల్ అధ్యక్షులు పి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. సమావేశంలో బ్యాంకు లింకేజీ ద్వారా 11941 డ్వాక్రా సంఘాలకు రూ.609.24 కోట్లు, స్త్రీనిధి ద్వారా 17167 డ్వాక్రా సంఘ సభ్యులకు రూ.67.98 కోట్లు రుణాల చెక్కులను లబ్దిదారులకు అందచేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తులు, అధికారుల చేతులమీదుగా అందచేశారు. విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ టాప్‌లు, వీల్ చైర్స్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, విభిన్న ప్రతిభావంతులు ఏడీ సువార్త పాల్గొన్నారు.

లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి తదితరులు

యుటిఎఫ్ నగర కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభూజి

చిన్నయ్య

యుటిఎఫ్ నగర అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులుగా యం.చిన్నయ్య, కె.ప్రభుజి ఎన్నిక య్యారు. శనివారం బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో నగర శాఖ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల తోపాటు, గౌరవా ధ్యక్షులుగా కొండపల్లి వెంకటేశ్వరరావు, సహాధ్యక్షులుగా ఇ.రాధ, జి.ప్రసాదరావు, కోశాధికారిగా బురాన్ అలీ, ఆడిటర్‌గా డి.చంద్రశేఖర్, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి యం.కళాధర్ హాజరయ్యారు. నూతన కార్యవర్గానికి పి.లక్ష్మీనారాయణ, షేక్.హనీఫా, కె.శిరీష అభినందనలు తెలిపారు.